76809 94755 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2016-18

రాజధాని వార్తలు దినపత్రికలో
పనిచేయుటకు సబ్ ఎడిటర్లు, రాష్ట్రవ్యాప్తంగా అడ్వర్టైజ్‌మెంట్
ఎగ్జిక్యూటివ్, రిపోర్టర్లు కావలెను
అనుభవాన్ని బట్టి ఆకర్షణీయమైన
జీతం ఇవ్వబడును.
76809 94755
rajadhanivartalu1@gmail.com

# రాజధాని వార్తలు

Voice of Voiceless

Dr. DWIBHASHYAM KASI VISHWANATH TEJASW
ఏపీలో ప్రఖ్యాతిగాంచిన చింతలూరు ఆయుర్వేద వైద్యులు
సంతానరాహిత్య సమస్యలకు
సంప్రదించండి
ph : 90329 90138, 93939 90138
email :dr.d.vishwanath@gmail.com
AYYAPPA AYURVEDIC SYNDICATE
Visakhapatnam

అమరావతి సంపుటి : 4 సంచిక 9, పేజీలు 4, వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ ‘ రాజధాని’ తొలి తెలుగు వార పత్రిక సోమవారం 19 - ఆదివారం 25 నవంబర్, 2018

వివరాలు2లో...

డేరింగ్ ఇందిర

వివరాలు3లో...

శరణార్థి నుంచి చట్టసభ వరకు

వివరాలు4లో...

బీజేపీ గారాల పట్టి వరుస స్కామ్‌లు...

వివరాలు4లో...

పేర్ల మార్పులోనే.. ప్రగతి

# అంతరిక్షంపై భారత్ ఆధిపత్యం

**రాజధాని వార్తలు, న్యూఢిల్లీ :** అంతరిక్షంలోకి రాకేష్ శర్మను పంపిన భారత్ త్వరలో మరో ముగ్గురిని పంపాలని ప్రయత్నిస్తోంది. 1984 ఏప్రిల్ 3న మరో ఇద్దరు రష్యన్ వ్యోమగాములతో రాకేష్ శర్మ అంతరిక్షానికి వెళ్లారు.అంతరిక్ష పరిశోధనలో దూసుకుపోతున్న ఇస్రో మరో ప్రతిష్టాత్మక ప్రయోగంతో మువ్వన్నెల జెండాను అంతరిక్షంలో రెపరెపలాడించనుంది. గగన్‌యాన్ ప్రయోగం ద్వారా అంతరిక్షంలోకి ముగ్గురు భారతీయ వ్యోమోగాములను పంపించనుందని ఇస్రో ఛీఫ్ కె శివన్ తెలిపారు. కాగా చంద్రయాన్.. మంగళ్‌యాన్‌ల తర్వాత భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన ప్రతిష్టాత్మక అంతరిక్ష కార్యక్రమం గగన్‌యాన్!

ముగ్గురు భారతీయ వ్యోమగాములను భూస్థిర కక్ష్యలోకి ప్రవేశపెట్టడమే కాకుండా వారు అక్కడే వారం రోజులపాటు గడపాలన్నది గగన్‌యాన్ ప్రయోగం ముఖ్య ఉద్దేశమని కె శివన్ తెలిపారు. రూ.10 వేల కోట్ల బడ్జెట్‌తో చేపట్టిన గగన్‌యాన్‌కు ఇంకా నాలుగేళ్ల సమయం ఉన్నా ఇస్రో ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా ముందుకు కదులుతోంది. వ్యోమగాములను మోసుకెళ్లే రాకెట్.. క్యాప్సూల్‌ల రూపకల్పనతో పాటు అనేక ఇతర టెక్నాలజీలు, పరికరాల అభివృద్ధి దేశవ్యాప్తంగా ఉన్న ఇస్రో పరిశోధనశాలల్లో కొనసాగుతున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తు అయితే భూస్థిర కక్ష్యలో ఉండగా



వ్యోమగాములు ఏమేం ప్రయోగాలు చేస్తారన్నది కూడా ఆసక్తికరంగా మారింది. ఈ ప్రయోగాల ద్వారా వాతావరణంలో పెను మార్పులను తీసుకురావాలనే ఆలోచన ఉన్నట్లు తెలుస్తోంది. గురుత్వాకర్షణ శక్తి తక్కువగా ఉన్న పరిస్థితుల్లో వైద్య పరికరాలను పరీక్షించడం, బయోసెన్సర్లు, వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు సూక్ష్మజీవులను ఉపయోగించుకోవడం వంటి 10 రంగాల్లో ఈ ప్రయోగాలు

## రూ.10 వేల కోట్లతో గగన్‌యాన్

ఉంటాయి.అయితే ఇది పరిమితమైన జాబితా కానే కాదని, దేశంలోని విద్యాసంస్థలు తమ ఆలోచనలను ఈ ప్రాజెక్టులో పాలుపంచుకోవచ్చని ఇస్రో అధికారులు చెబుతున్నారు. భూమికి కనీసం 400 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రయోగాలు జరుగుతాయని దీనిపై పూర్తి స్థాయిలో కసరత్తు చేస్తున్నామని ఇస్రో టీం తెలిపింది. వ్యోమగాములు ఉన్న ప్రాంతం లోపలి ఉష్ణోగ్రత భూమ్మీద గది ఉష్ణోగ్రతతో సమానంగా ఉంటుందని, వాతావరణ పీడనం సముద్రమట్టం వద్ద ఉండాల్సినంత ఉంటుందని ఇస్రో అధికారి ఒకరు తెలిపారు.

కొన్ని ప్రయోగాలు వ్యోమగాములు ఉండే క్యాప్సూల్ లోపల జరిగితే.. కొన్ని బయట కూడా జరుగుతాయి. ఈ నేపథ్యంలో అంతరిక్షంలో ఉండే పరిస్థితులతో పాటు రాకెట్‌లో భూస్థిర కక్ష్యలోకి చేరే సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను కూడా తట్టుకునేలా రెండు రకాల పరికరాలను ఇస్రో తయారు చేస్తోంది క్యాప్సూల్ లోపల వాడే పరికరాలు రాకెట్ ప్రకంపనలు, ధ్వనులను కూడా తట్టుకునేలా తయారు చేయనున్నారు. ఈ ప్రయోగం 2020 డిసెంబర్ లో పట్టాలకెక్కనుంది. ఇది కనుక విజయవంతమయితే అంతరక్షంలో భారత్ విజయ పతాకం ఎగురవేస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.




# బీజేపీ బాటలో రాహుల్

## లౌకికత్వానికి తిలోదకాలు

**రాజధాని వార్తలు :** ప్రజాస్వామ్యం, లౌకికవాదానికి రెండు కళ్లుగా నెహ్రూ, ఇందిర, రాజీవ్ దేశాన్ని పటిష్టం చేయగా, వారి వారసుడు రాహుల్ గాంధీమాత్రం ఎన్నికల సమయంలో గుడులు, గోపురాలు, గోవులు అంటూ హామీలు గుప్పిస్తున్నారు. కర్ణాటక ఎన్నికల్లో శివాలయాలు, మఠాలు చుట్టూ తిరుగ్గా, మధ్యప్రదేశ్ ఎన్నికల మేనిఫెస్టోలో గోశాలలతో పాటు రాముడు- నర్మద-గోమూత్రం అంశాలను ప్రజల ముందుంచారు. దీంతో కాంగ్రెస్ పార్టీ కూడా లౌకికతత్వాన్ని వదులు కున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా రెండు జాతీయ పార్టీలు హిందూత్వ పోకడలతో ముస్లిం మైనార్టీలు,దళితులు,ఆదివాసీలు,గిరిజనులు,ఇతర వెనుకబడిన వర్గాలు ఆందోళనకు గురవుతున్నారు. మతం కన్నా మానవత్వం ముఖ్యమని, మతాలు, కులాలను అధిగమించి ముందుకెళ్లాలని ఆయన ప్రచారం చేయడంలో పూర్తిగా విఫలం చెందారు. వాస్తవానికి మతం వ్యక్తిగతమైంది. ఇష్టమైన మతాన్ని అనుసరించే హక్కు, ఇష్టపడిన మతంలోకి మారే హక్కు రాజ్యాంగం కల్పించింది. అయితే

- మిగతా 2 లో

# వాటర్ రేసుల కేంద్రంగా అమరావతి

**రాజధాని వార్తలు, విజయవాడ :** మంచినీటిలో నిర్వహించే వాటర్ రేసులు కేంద్రంగా అమరావతిని కేరాఫ్‌గా చేస్తామని ఎఫ్1 హెచ్2వో గ్రాండ్ ప్రిక్స్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. శుక్రవారం నగరంలోని బెరంపార్కులో ఎఫ్1 హెచ్2వో గ్రాండ్ ప్రిక్స్-2018 రేసులను బోట్ పై నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరీ, మనవడు దేవాన్ష్‌లతో కలసి ప్రారంభించి నదిలో రేసులను తిలకించారు. అనంతరం భవానీఘాట్ వద్ద ఏర్పాటు చేసిన పర్యాటక సదస్సును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లాంఛనంగా ప్రారంభించారు. పర్యాటక సదస్సులో భాగంగా ఏర్పాటు చేసిన సిఆర్‌డిఎ, పర్యాటకశాఖ, హస్తకళల స్టాల్స్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఎఎఫ్1 హెచ్2వో రేసుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, మంత్రులు భూమా అఖిల ప్రియ, నారా లోకేష్ మరియు సతీమణి బ్రహ్మణి, దేవినేని ఉమామహేశ్వరరావు, ప్రత్తిపాటి పుల్లారావు, జడ్పీ చైర్‌పర్సన్ శ్రీమతి గద్దె అనురాధ, ఎఎఫ్1 హెచ్2వో ప్రెసిడెంట్ నికోదేశాన్ డిర్మానో, యుఐఎం చైర్మన్ గాయస్ రఫాయల్, పర్యాటక శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా, ఏపీ టూరిజం ఆథారిటీ ఎండీ హిమాంషు శుక్లా, జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.





## వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్తగా శ్రీదేవి

**రాజధాని వార్తలు, తాడికొండ :** గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త డాక్టర్ వుండవల్లి శ్రీదేవి శుక్రవారం వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిశారు. నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించినందుకు ఆమె పార్టీ గౌరవాధ్యక్షురాలు వైయస్ విజయమ్మ, అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీదేవి మీడియాతో మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల కోసమే పాటుపడుతున్న వైఎస్ జగన్‌ను జనం నుంచి వేరు ఎవరూ చేయలేరని పేర్కొన్నారు. జననేతకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక విశాఖ విమానాశ్రయంలో గత నెల 25వ తేదీన జగన్‌పై హత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. హత్యాయత్నం ఘటనకు చంద్రబాబు పూర్తి బాధ్యత వహించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపు తథ్యమని, వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయమైందన్నారు. ఈ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరన్నారు. జననేతను ముఖ్యమంత్రిని చేసేందుకు శాయశక్తుల కృషి చేస్తామన్నారు.

# మంగళగిరి నియోజకవర్గంపై సీఎం ఫోకస్

## ఆశావహుల అందరికీ క్లాస్ తీసుకున్న చంద్రబాబు

**రాజధాని వార్తలు, అమరావతి :** అసెంబ్లీ ఎన్నికలు ముంచుకొస్తోన్న నేపథ్యంలో తాజాగా మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు అందరితో సీఎం చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. ఉండవల్లిలోని సీఎం గెస్ట్ హౌస్‌లో ప్రత్యేక సమావేశం జరిగింది. నేతల కంటే ముందు ముఖ్యకార్యకర్తల తో తెలుగుదేశం పార్టీ పరిస్థితిపై ఆయన తనదైన శైలిలో వాకబు చేశారు. ఈ సమావేశం విషయం ముందుగానే సమాచారం అందడంతో నేతలందరూ ఎలర్ట్ అయ్యారు. సీఎం ముందు ఏమి మాట్లాడాలో రిహార్సల్స్ వేసుకొని స్కూల్ పిల్లల్లాగ బుద్ధిగా తయారై ఆయన ముందు హాజరయ్యారు. గత ఎన్నికల్లో కేవలం పన్నెండు ఓట్ల తేడాతో ఓడిపోయిన నియోజకవర్గ పార్టీ ఇన్చార్జ్ గంజి చిరంజీవి ఆశావహుల జాబితాలో ఉన్నారు. ఈసారి ఎలాగైనా టిక్కెట్ దక్కించుకోవాలన్న గట్టి పట్టుదలతో ఉన్నారు. ఆ మేరకు చాలా మంది కార్యకర్తలను సిద్ధం చేసుకొని సమావేశానికి హాజరయ్యారు. చిరంజీవి తో భేటీ అయిన చంద్రబాబు నాయుడు పనితీరును మెచ్చుకున్నప్పటికీ మరింత సమర్థత చూపించాల్సి ఉందని అన్నట్టుగా విశ్వసనీయ సమాచారం. కాస్తంత నిరాశ పడినప్పటికీ తనకే మంగళగిరి


గంజి చిరంజీవి


పోతినేని శ్రీనివాసరావు


మనోజ్ కుమార్


మురుగుడు హనుమంతరావు


జంగాల సాంబశివరావు

సీటు ఖరారు అవుతుందన్న విశ్వాసాన్ని తన సన్నిహితుల వద్ద వ్యక్తం చేసినట్లుగా తెలుస్తోంది. మున్సిపల్ చైర్మన్గా నియోజకవర్గ ఇన్చార్జిగా తాను పనిచేస్తున్న తీరు ముఖ్యమంత్రిని ఇతర పార్టీ పెద్దలను ఆకట్టుకుంటుందన్న నమ్మకం చిరంజీవికి ఉంది. అన్నిటిని మించి మంగళగిరి సీటును చేనేత వర్గీయులకే దక్కే నేపథ్యంలో తనకు టిక్కెట్ లభించడం ఖాయం అన్న విశ్వాసాన్ని చిరంజీవి వ్యక్తం చేస్తున్నట్లుగా తెలుస్తోంది.

### మాజీ మంత్రి హనుమంతరావు తో భేటీ

కాంగ్రెస్ పార్టీ నుంచి జంప్ చేసిన మాజీ మంత్రి ఎం హనుమంతురావు తో కూడా ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. నియోజకవర్గంలోని వివిధ కులాల బలాబలాలను పార్టీ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆశావహుల జాబితా హనుమంతరావు కూడా ఉన్నారు. శైలితో కాంగ్రెస్ పార్టీ పెద్దలను ఆకట్టు కున్న ఈయన రెండుసార్లు ఎమ్మెల్యేగా ఒక సారి మంత్రిగా పని చేశారు. పద్మశాలియుల కుల పెద్దగా దశాబ్దాలుగా కొనసాగుతున్న హనుమంతరావు ఈసారి ముఖ్యమంత్రి తనకు అవకాశం ఇస్తారన్న ఆశాభావంతో ఉన్నారు.


ఆశావహుల్లో సీనియర్ నాయకుడు పోతినేని శ్రీనివాసరావు కూడా ఉన్నారు. ఐదేళ్ల క్రితమే ఇక్కడి సీటు కోసం ప్రయత్నాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నుండి గంజి చిరంజీవిని టీడీపీ లోకి తీసుకు వచ్చింది. కానీ గత ఎన్నికల్లో చిరంజీవి కి టికెట్ లభించడం విశేషం. కుల సమీకరణాలు లో భాగంగా పోతినేని కి టికెట్ దక్కలేదు. ఈసారి కూడా అదే పరిస్థితి ఎదురవుతుందని ఎమ్మెల్సీ కోసం పోతినేని ప్రయత్నాలు చేస్తున్నట్లుగా సమాచారం ఉంది. చంద్రబాబునాయుడు తాజా సమావేశంలో తాడేపల్లికి చెందిన ప్రముఖ నేత జంగాల సాంబశివ రావును కూడా పరిశీలించారు. పోలీస్ డిపార్ట్మెంట్ నుంచి వాలంటరీ రిటైర్మెంట్ తీసుకుని రాజకీయాల్లోకి వచ్చిన జంగాల సాంబశివరావు రియల్ ఎస్టేట్ వ్యాపార రంగంలో రాణించారు. మరోపక్క ధార్మిక కార్యక్రమాలు చేస్తూ మంచి వ్యక్తిగా పేరు సంపాదించారు. కుల సమీకరణాలు లో భాగంగా ఒకవేళ కాపు కులానికి ఛాన్స్ దక్కి తే అది జంగాలకు వరం కాగలదు. సమావేశం లో తాడేపల్లికి చెందిన మనోజ్ కుమార్ చౌదరి ఆయన సతీమణి శైలజారాణి తదితర ప్రస్తావనలు కూడా వచ్చినట్లుగా సమాచారం. ఏది ఏమైనా మంగళగిరి నియోజకవర్గం పై ఒక ప్రాథమిక అంచనా కోసమే ఈ సమావేశం జరిగినట్లుగా తెలుస్తోంది. వీరిలో ఎవరికైనా టికెట్ లభించవచ్చు, లేదా బయటనుండి అభ్యర్థులు రావచ్చు. ప్రధాన ప్రతిపక్షం వైసీపీ తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే ఆర్కే ఈసారి కూడా బరిలో నిలిచారు. ఎట్టి పరిస్థితుల్లో ఆర్కే ని గెలవనియకూడదన్న పట్టుదలతో టీడీపీ అధిష్టానం ఉన్నట్లుగా సమాచారం. అందుకని మంగళగిరి సీటు మీద చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లుగా విశ్వసనీయ వర్గాలు తెలియజేస్తున్నాయి. ప్రాథమిక సమాచారం తీసుకున్న చంద్రబాబు మరికొన్ని రోజులు కసరత్తు చేసి మంగళగిరి పై నిర్ణయం తీసుకుంటారని రాజధానిలో వార్తలు తెలియజేస్తున్నాయి. ఆర్కే ఓసి అభ్యర్థి కావడంతో తెలుగుదేశం బీసీలకు ప్రాధాన్యత ఇచ్చి మార్కులు కొట్టేయాలని యోచనలో ఉంది.

## నూతన కార్యాలయ ప్రారంభం

**రాజధాని వార్తలు, విజయవాడ :** గురువారం విజయవాడ బందరురోడ్‌లోని మసీదు రోడ్‌లో ఆంధ్రప్రదేశ్ నూర్ భాషా/దూదేకుల ముస్లిం కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనమండలి ఛైర్మన్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ విద్యపరంగానూ, ఉద్యోగపరంగానూ నూర్ భాషా/దూదేకుల ప్రజానీకానికి ప్రభుత్వం అన్నివిధాల సహకారాన్ని అందిస్తోందన్నారు. ఆర్థికపరమైన తోడ్పాటుతో వారు నిలదొక్కుకునేలాగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నాదన్నారు. ముస్లిం మైనారిటీ వర్గాలకోసం ప్రభుత్వం అన్నివిధాల తోడ్పాటును అందించడం శుభపరిణామమన్నారు.


శాసనమండలి ఛైర్మన్ అహ్మద్ షరీఫ్

## నేటి లోకం




## ఆంధ్రాలో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోం..

### తెలంగాణ ఎన్నికల్లో మహాకూటమిదే విజయం : కేఈ

**రాజధాని వార్తలు, కర్నూలు :** తెలంగాణ ఎన్నికల్లో మహాకూటమి(ప్రజాకూటమి) ఘనవిజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఏపీ మంత్రి కేఈ కృష్ణమూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. ఏపీ ప్రభుత్వం సీబీఐకి ఇచ్చిన సమ్మతి ఉత్తర్వులను జీవో ద్వారా రద్దు చేయడాన్ని ఆయన సమర్థించుకున్నారు. కేవలం ఆంధ్రప్రదేశ్ లోనే కాకుండా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సైతం సీబీఐపై ఆంక్షలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. కర్నూలు జిల్లాలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేఈ మాట్లాడారు.ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీతో టీడీపీ ఎట్టి పరిస్థితుల్లోనూ పొత్తు పెట్టుకోబోదని



- మిగతా 2 లో

AMARAVATHI WELFARE COUNCIL
TRIPLE “S” HOSPI HOME

- ఔత్సాహిక మహిళలు మరియు యువతులకు ఆహ్వానం (18 నుండి 35 సం॥ల లోపు)
- బేసిక్ నర్సింగ్ ప్రొసీజర్స్ పై శిక్షణ
- కనీసం చదువుకున్న మరియు ఒంటరి మహిళలకు ఉపాధితో కూడిన ఉచిత శిక్షణ

Sporthy

AMARAVATHI WELFARE COUNCIL AWC ANDHRA PRADESH

safe-secure-service
Ph: 88861 11881, 70365 21002

## రాజధాని వార్తలు కలం

### ఈ అవార్డులెందుకు ?

తెలుగుదేశం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలకు వినోదాన్ని పంచిపెడుతున్నాయేమో కాని, ప్రజాసమస్యలు మాత్రం ఎక్కడవక్కడే పేరుకుపోతున్నాయి. ఇటీవల విజయవాడలోని మున్సిపల్ స్టేడియంలో సోషల్ సమ్మిట్ అవార్డులు అందచేశారు. అసలు ఎందుకు ఆ అవార్డులు ప్రకటించారు ? దానికి విధివిధానాలేంటి అనేది సామాన్యులకు ఇప్పటికీ అర్ధంకాని పజిల్‌లా ఉండిపోయింది. కొత్తరాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉందని వాపోయే ముఖ్యమంత్రి చంద్రబాబు ముంబాయి నుంచి కరీనాకపూర్‌ను పిలిపించి స్టైలిష్ ఐకాన్ అవార్డు ఇవ్వడంలో ఔచిత్యమేంటో అర్ధం కావడం లేదు. మోస్టు లైకింగ్ సౌత్ ఇండియన్ యాక్ట్రస్ సుమంత, సింగర్‌దేవీశ్రీలకు అందించారు. వాస్తవానికి సాంస్కృతిక, సేవా, సాంకేతిక మొదలైన రంగాల్లో విశేషమైన కృషి చేసినవారికి అవార్డులను అందచేసే సంప్రదాయం ఉంది. సోషల్ సమ్మిట్ అవార్డులకు కొలమానం ఏమిటి ? అవార్డు గ్రహీతలు ఏయే రంగాల్లో కృషి చేశారు ? వంటి వాటికి సమాధానం దొరకడం లేదు. ఆకలిని మర్చిపోయేందుకు నల్లమందు ఇస్తున్నట్లు రాష్ట్ర సమస్యలను పట్టించుకోకుండా రోజుకో ఈవెంట్‌తో రాష్ట్రప్రభుత్వం ప్రజలను వినోదం అనే మత్తులోకి దింపుతోంది.

తిత్లీ తుపానులో అధికార పార్టీ నేతల చేతివాటం, సామాన్య జనం హాహాకారాల గురించి వార్తాపత్రికలు ప్రచురించినా వాటిపై విచారణ జరిపే సమయం, ఆసక్తి ప్రభుత్వానికి లేదు. ఒకవైపు రాష్ట్రంలో పసిపిల్లల పరిస్థితి రోజురోజుకు క్షీణిస్తోంది. **రాష్ట్రంలో చిక్కిపోతున్న చిన్నారుల సంఖ్య ఈ ఏడాది జూన్‌తో పోల్చితే ఆగస్టు నాటికి 5.5 శాతం నుంచి 8.4 శాతానికి పెరిగింది. దీనిని బట్టే పౌష్టికాహార పంపిణీ నేతిబీరలో నేయి చందమేనని తేటతెల్లమవుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరులో ఇదే కాలంలో చిక్కిపోయిన చిన్నారుల శాతం రెట్టింపైంది. ఇవన్నీ సర్కారు అధికారిక గణాంకాలే.**

గర్భిణీలు, బాలింతలు పోషకాహారానికి దూరమవుతున్నారు ఆ సమస్యను పరిష్కరించాల్సి ఉంది. డెంగీ, చికెన్‌గున్యా వంటి వ్యాధులు రాష్ట్రాన్ని చుట్టుముట్టగా, ప్రభుత్వాసుపత్రుల్లో మందులు, కనీస సౌకర్యాలు లేకుండా మురికి కూపాలుగా పడిఉన్నాయి. రాయలసీమ రైతులు తీవ్ర దుర్భిక్షంలో చిక్కుకున్నారు. వారిని పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు. దీంతో వారంతా వలసపోతూ అక్కడ వేధనాభరితంగా కాలం వెళ్లదీస్తున్నారు. ముఖ్యమంత్రి, మంత్రివర్గ సహచరులు ఇలాంటి తీవ్రమైన సమస్యలపై దృష్టి పెట్టకుండా అత్యధిక పారితోషికాలు అందుకుంటున్న సినీ, క్రికెట్ సెలబ్రటీలను ఆహ్వానించి,వారికి విమానఛార్జీలు, అత్యాధునిక హోటళ్లు వంటి సౌకర్యాలు కల్పించి అవార్డులు ఇవ్వడం అవసరమా ? లేదంటే వచ్చే ఎన్నికల్లో వారిని అధికార పార్టీ ప్రచారానికి వినియోగించుకోవడం కోసమా ? విజయవాడలో ప్రస్తుతం పవర్ బోటింగ్ రేస్,గ్లోబల్ మ్యూజికల్ ఫెస్టివల్, ఎయిర్‌షోలతో సందడి చేస్తోంది. ప్రభుత్వంలో ఒక శాఖ పర్యాటకరంగం అంతేకాని పర్యాటకమే ప్రభుత్వం కాదు. ఎన్నికల్లో భారీ క్యూల్లో ఉండి ఓట్లు వేసే ప్రజలు మాత్రం ఆకలికడుపులతో పడుకుంటున్నారు. ఇది ప్రభుత్వం గుర్తిస్తే మంచిది.

# డేరింగ్ ఇందిర





THE TIMES OF INDIA

14 TOP BANKS ARE NATIONALISED

Ordinance follows unanimous Cabinet decision

"The Times of India" News Service

NEW DELHI, July 19.

WITHIN an hour of the formal exit of Mr. Morarji Desai from the Union Government, the Cabinet today decided to nationalise 14 major commercial banks, thus providing an immediate economic justification for the Prime Minister's political decisions taken during the week.

Nationalised banks

Kamaraj, Chavan happy

'Syndicate' in disarray as Morarji goes

Assam flood worsens: heavy havoc

New era

**(ఇందిర 101 జయంతి సందర్భంగా)**

**నెహ్రూకుమార్తెగా అధికారం చేపట్టినప్పటికీ, ఆమె తెచ్చిన అనేక సంస్కరణలు దీర్ఘకాలం ఆమెను ప్రధాని పదవిలో కూర్చుండేలా చేశాయి. దేశీయంగా,అంతర్జాతీయంగా నెలకొన్న అనేక క్లిష్టసమస్యలను నిబ్బరంగా ఎదుర్కొన్నారు. గరీబీ హఠావో నినాదాలు, బ్యాంకుల జాతీయకరణ, పేదలకు బంజరు భూముల పంపకం వంటి పథకాలే కాకుండా పంచవర్ష ప్రణాళికల ద్వారా ఆమె దేశాభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.ఆమె చేపట్టిన చర్యలతో బ్యాంకులు సామాన్యుల చెంతకు వస్తే, మోడీ అకస్మాత్తుగా ప్రకటించిన పెద్దనోట్లరద్దుతో దేశప్రజలంతా అష్టకష్టాలు పడ్డారు.**

ఆమె కాలంలో అధికారం దుర్వినియోగం చెందిందని అప్పటి నాయకులు చెబుతున్న మాట వాస్తవం. అయితే వ్యవస్థల ధ్వంసం మాత్రం కాంగ్రెస్ హయాంలో కాలేదు. **ప్రస్తుతం మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవస్థలన్నింటినీ సమూలంగా నాశనం చేస్తోంది.**


ఇందిరాగాంధీ చేసిన తప్పులు కేవలం రెండే అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నట్వర్‌సింగ్ రాసిన ఆత్మకథ

'వన్ లైఫ్ ఈజ్ నాట్ ఎనఫ్' పుస్తకంలో వివరించారు. దానిలో ఒకటి స్వర్ణదేవాలంలో చేపట్టిన ఆపరేషన్ బ్లూస్టార్ కాగ, రెండవది అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ). ఈ రెండింటికీ కూడా ఆమె వెంటనే ఫలితం అనుభవించాల్సి వచ్చింది. ఎమర్జెన్సీ తర్వాత ఎన్నికల్లో ఆమె పదవిని కోల్పోగా, స్వర్ణదేవాలయంలో జరిగిన సిక్కుల ఊచకోతకు ఆమె ప్రాణాలే ఫణంగా పెట్టాల్సి వచ్చింది. అయితే గుర్తుంచుకోవాల్సిన విషయం ఆమె ఎమర్జెన్సీని ప్రకటించినా ధైర్యంగానే చేశారు. **ప్రస్తుత ఎన్‌డీఏ ప్రభుత్వ ప్రధాని మోడీ అప్రకటిత ఎమర్జెన్సీని కొనసాగిస్తున్నారని బీజేపీ కురువృద్ధుడు అద్వానీ ఆపార్టీ అధికారంలోకి వచ్చిన మూడునెలల్లోనే ప్రజలను హెచ్చరించగా, ఇందుకు ఆయన మోడీ నుంచి అనేక అవమానాలను కూడా పొందిన విషయం తెలిసిందే...**ఎమర్జెన్సీ సమయంలో ఇందిరను వ్యతిరేకించిన వారినందరినీ ఆమె జైళ్లకు పంపగా, బీజేపీ హయాంలో హేతువాదులను, ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిని కాషాయమూకలు హత్యలు చేశాయి. దేశంలో ఎన్నడూ లేని విధంగా గోరక్షక ముఠాల పేరుతో ముస్లిం మైనార్టీలను, దళితులను నడిరోడ్డుపై హత్యలు చేస్తున్నా పట్టించుకోని ప్రభుత్వాన్ని దేశప్రజలంతా చూశారు. ఇందిరా హయాంలో అగ్రకులాలు, దళితులపై విరుచుకు పడితే ఒకానొక సమయంలో దళితులకు ఆయుధాలు సరఫరా చేయాలన్న ఆలోచనకు కూడా వచ్చారు. అయితే హింస మరింత ప్రజ్వరిల్లే అవకాశం ఉందని రాజకీయసహచరలు చెప్పడంతో ఆమె తన ఆలోచనను విరమించుకున్నారు. అధికారం పీఠం ఎక్కడం కోసం నోటికొచ్చిన అబద్ధాలన్నీ చెప్పామని, వాటిని నెరవేర్చలేమని కేంద్ర రోడ్డురవాణా శాఖ మంత్రి నితిన్‌గడ్కరీ చెప్పడాన్ని బట్టి బీజేపీ దేశ ప్రజలను ఎంత మోసం చేసిందో తెలుస్తోంది.

**స్వాతంత్ర్యానంతరం ఇస్రో, ఐఐటీ,ఐఐఎం, ఎయిమ్స్ వంటి అత్యున్నత ప్రమాణాల విద్యాలయాలను ఏర్పాటు చేసి దేశం శాస్త్ర,సాంకేతికంగా ముందుకెళడానికి నెహ్రూ, ఇందిరలు ఎంతో కృషి చేస్తే ప్రస్తుత ప్రభుత్వం వాటిని రామాయణ, మహాభారతాల పాఠ్యాంశాలతో నింపాలనుకుంటోంది. దేశం ఎటుపోతోందో యువతరం ఒక్కసారి ఆలోచించాలి..**

**– బోస్**

## చింతమనేని తీరుపై చంద్రబాబు ఆగ్రహం



**రాజధాని ప్రతినిధి, అమరావతి :** దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తీరుపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. చింతమనేని అనుచరులు గద్దె కిషోర్ మరికొందరు గార్లమడుగు మాజీ సర్పంచి సాంబశివకృష్ణారావుపై దాడి చేసిన ఘటనపై ముఖ్యమంత్రి అసహనం వ్యక్తం చేస్తూ, ఎన్నిసార్లు చెప్పినా చింతమనేని తీరు మారడం లేదంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీకి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఒక్కరు చేసే తప్పునకు పార్టీ మొత్తం సమాధానం చెప్పుకోవాల్సి వస్తోందంటూ చంద్రబాబు వద్ద పలువురు సీనియర్ నేతలు ప్రస్తావించి, చింతమనేని తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయని ఫిర్యాదు చేశారు. దీంతో చంద్రబాబు చింతమనేనిపై మండిపడ్డారు. పని చేస్తే సరిపోదని.. పద్ధతిగా ఉంటేనే పార్టీలో భవిష్యత్తు ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. సహనానికి పరీక్ష పెడితే ఉపేక్షించేది లేదని చంద్రబాబు హెచ్చరించారు.

## జనవరి4కి ఓటర్ల తుది జాబితా సిద్ధం

**రాజధాని వార్తలు, విజయవాడ :** రాష్ట్రంలో ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులు కోసం 32 లక్షల మందిపైగా దరఖాస్తు చేసుకున్నారని వాటిని ఈ ఏడాది నవంబరు 30 లోగా పూర్తిస్థాయిలో పరిష్కరించి వచ్చే జనవరి, 4న తుది జాబితా సిద్ధంచేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమీషనర్ ఆర్‌పి సిసోడియా పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఇరిగేషన్ క్యాంపు కార్యాలయంలోని రైతు శిక్షణా కేంద్రంలో మరోదఫా ఎన్నికల ఎలక్టోరల్ రోల్ అధికారులు(ఇఆర్‌వోలు), సహాయ ఎలక్టోరల్ (ఎఇఆర్‌వోలు) అధికారులకు "ఇఆర్‌వో నెట్" పై శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్‌పి సిసోడియా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా ఓటుహక్కు కల్పించాలన్నారు.

## ప్రముఖ నటుడు, యాడ్ గురు కన్నుమూత



**గాంధీ చిత్రంలో జిన్నా పాత్ర**


**ముంబై:** ప్రముఖ నటుడు, ఐకానిక్ యాడ్ ఫిల్మ్ మేకర్ అలెక్యూ పదంసీ (90) కన్నుమూశారు. శనివారం ఉదయం ముంబైలో తుదిశ్వాస విడిచారు. పదంసీ కొంతకాలం ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్టు సమాచారం. అలెక్యూ లింటాస్ ఇండియా యాడ్ ఏజెన్సీ స్థాపించి ప్రఖ్యాతి గాంచారు. ఎన్నో సృజనాత్మకమైన యాడ్స్‌ను తీసి తన ప్రత్యేకతను చాటుకున్నారు. ముఖ్యంగా లిరిల్, హమారా బజాజ్, కామసూత్ర కపుల్, ఎంఆర్‌ఎఫ్ లాంటి ప్రజాదరణ పొందిన యాడ్స్ ఆయన చేతుల్లో రూపుదిద్దుకున్నవే. 2000 సంవత్సరంలో పద్మశ్రీ దక్కింది. ఇండియన్ ఎడ్వర్టైజింగ్ మ్యాన్ ఆఫ్ ది సెంచరీ అవార్డుతో ఆయనను ఎడ్వర్టైజింగ్ క్లబ్ సత్కరించింది. అలాగే రిచర్డ్ అటెన్‌బరో ప్రముఖ చిత్రం గాంధీలో ముహమ్మద్ అలీ జిన్నా పాత్ర పోషించారు

## బీజేపీ బాటలో రాహుల్

(మొదటిపేజీ తరువాయి)

రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ బీజేపీ చేస్తున్న మతోన్మాద రాజకీయాలకు వందేళ్ల చరిత్రకలిగిన కాంగ్రెస్ భుజానికి ఎత్తుకోవడం దేశ ప్రజలను నివ్వెర పరుస్తోంది. నీకు జంధ్యం ఏది ? నీ కులదైవం ఎవరు వంటి బీజేపీ ఆర్‌ఎస్‌ఎస్ ప్రశ్నలకు సమాధానం చెప్పేపనిలో రాహుల్ ఉన్నారు. మధ్యప్రదేశ్ ఎన్నికల్లో ఆధ్యాత్మిక విభాగ్ పేరుతో ఒక శాఖను ఏర్పాటు చేస్తామని, 14 ఏళ్ల అరణ్యవాసం సమయంలో శ్రీరాముడు సందర్శించిన 'రామ్‌ఫథ్' అభివృద్ధి, గోమూత్రం, పిడకలను వాణిజ్య స్థాయిలో ఉత్పత్తి చేయడం, ప్రతీ గ్రామంలో గోశాల, హిందువులు పవిత్రంగా భావించే నర్మదానదీ పరిరక్షణకు చర్యలు, నర్మదా పరివాహక ప్రాంతంలోని పుణ్యక్షేత్రాల అభివృద్ధికి రూ. 1.100 కోట్ల నిధుల కెటాయింపులతో విడుదల చేసిన మేనిఫెస్టో కాంగ్రెస్ దివాళాకోరుతనాన్ని వ్యక్తం చేస్తోంది. కేరళలో అన్ని వయస్సుల మహిళలను శబరిమలకు అనుమతించాలని సుప్రీంకోర్టు తీర్పును వెలువరించడంపై కూడా ఆ పార్టీ బీజేపీతో కలసి ఆందోళనలు నిర్వహించి, ఆలయ ఆచారాలను పరిరక్షించాలని కోరడం కాంగ్రెస్ నరనరాన మతోన్మాదాన్ని నింపుకుంటుందన్న సత్యంతోపాటు, సర్వోన్నత న్యాయస్థానం తీర్పుకు వ్యతిరేకిస్తూ, బీజేపీతో కలసి నిరసన ఆందోళనలు నిర్వహించడం పార్టీలోని సీనియర్లు, లౌకికవాదులలకు మింగుడు పడటంలేదు. అధికారాన్ని చేజిక్కించుకునే రెండు పార్టీలు మతోన్మాద దారిలో ప్రయాణిస్తుంటే బలమైన శక్తిగా ఎదిగి అధికారాన్ని చేజిక్కించుకునే దిశలో వామపక్షాలు లేకపోవడం దౌర్భాగ్యం.

## తప్పులను కప్పిపుచ్చుకోవడానికే సీబీఐకి అనుమతి నిరాకరణ



**న్యూఢిల్లీ :** కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కు రాష్ట్రంలో దాడులు, దర్యాప్తు చేసేందుకు అనుమతి ఉపసంహరిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పుబడుతూ సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్న సంగతి తెలిసిందే. ఏకంగా సీబీఐకి మోకాలడ్డుతూ చంద్రబాబు సర్కారు తీసుకున్న నిర్ణయంపై న్యాయవర్గాలు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. తాజాగా కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ ఈ విషయంపై స్పందించారు. తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికే సీబీఐని రాష్ట్రంలోకి అనుమతించడం లేదని ఆయన అన్నారు. అవినీతి విషయంలో ఏ రాష్ట్రానికీ సార్వభౌమాధికారం లేదని జైట్లీ స్పష్టం చేశారు. ఏదైనా జరుగుతుందేమోననే భయంతోనే ఏపీలోకి సీబీఐని రానీయకుండా నిర్ణయం తీసుకున్నారని ఆయన తప్పుబట్టారు.

# టెన్త్ ఫీజు రాయితీకి ఆదాయం రూ.24వేలు

- విద్యాశాఖ చోద్యం
- విద్యార్థుల తల్లిదండ్రుల గగ్గోలు



**రాజధాని వార్తలు, అమరావతి :** టెన్త్ పరీక్షల్లో రిజర్వేషన్ వర్గాల విద్యార్థులు మినహాయింపు పొందాలంటే..వారి తల్లిదండ్రుల ఆదాయం ఏడాదికి రూ.24వేలలోపు ఉండాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఏపీ టెన్త్ మార్చి-2019 పరీక్షలకు తొలిసారిగా హాజరయ్యే రిజర్వేషన్ విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రాయితీ కల్పించింది. ఎస్సీ,ఎస్టీ, బీసీ విద్యార్థులకు కల్పించిన ఫీజు రాయితీ పరిధిపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణ ప్రాంతాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రుల సంవత్సర ఆదాయం రూ.24వేలలోపు గ్రామీణ ప్రాంతాల తల్లిదండ్రుల ఆదాయం రూ.20వేలలోపు ఉండాలని నిర్ధారించారు. రాష్ట్ర వ్యాప్తంగా తెల్లరేషన్‌కార్డు కలిగిన అభ్యర్థుల ఆదాయం దాదాపు 40వేల నుంచి రూ.లక్ష వరకూ ఉంటుంది. అన్నిఫీజు రాయితీలు, సంక్షేమ పథకాల ఎంపికలో ఇదేపద్ధతి ప్రభుత్వం పాటిస్తుంది. విద్యాశాఖాధికారులు నిర్ధారించిన ఫీజు రాయితీ దీనికి విద్దూరంగా ఉంది. పట్టణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రులకు 24వేలలోపు, గ్రామీణ ప్రాంతాల్లో 20వేలలోపు ఉండాలని/ 2.5 ఎకరాలలోపు మాగాణి/ 5 ఎకరాలలోపు మెట్ట పొలం మించని వారి తల్లిదండ్రుల విద్యార్థులకు ఫీజు మినహాయింపు వర్తిస్తుందని వెల్లడించారు. అతి తక్కువ పరిధితో ఇచ్చిన ఫీజు రాయితీతో ఎంతమంది ప్రయోజనం పొందుతారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. అటు ఫీజు మినహాయింపు కోరి వారంతా తహసీల్దార్ కార్యాలయం నుంచి ఆదాయ ధ్రువీకరణ పత్రాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు తీసుకోవాలనే నిబంధన విధించారు. పరీక్షల ఫీజు చెల్లింపునకు అతి తక్కువ సమయం ఉన్నందున తెల్లరేషన్‌కార్డును పరిగణలోకి తీసుకుని ఫీజు మినహాయింపునకు అవకాశం ఇవ్వాలని తల్లిదండ్రు కోరుతున్నారు. ఒకేషనల్ విద్యార్థులు రెగ్యులర్ పరీక్ష ఫీజు రూ.125తోపాటు అదనంగా రూ.60 చెల్లించాలి. అభ్యర్థుల దరఖాస్తులను ఆయా పాఠశాలల ద్వారా ఆన్‌లైన్లో అప్‌లోడ్ చేయాలి. పూర్తి వివరాల్ని 'బీఎస్‌ఈఏపీ.ఓఆర్‌జీ' వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

**ఫీజు వివరాలివీ..**

**అపరాధ రుసుం లేకుండా**

(రూ.125 ఫీజు చెల్లింపు) 30-11-2018
రూ.50 అపరాధ రుసుంతో 15-12-2018
రూ.200 అపరాధ రుసుంతో 24-12-2018
రూ.500 అపరాధ రుసుంతో 3-1-2019

## ఆంధ్రాలో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోం..

(మొదటిపేజీ తరువాయి)

కేఈ కృష్ణమూర్తి స్పష్టం చేశారు. తెలంగాణలో ఆ పార్టీతో మహాకూటమి ఏర్పాటు చేయడం వ్యూహాత్మక అవసరమని చెప్పారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే ఆంక్షలు ఉన్నప్పుడు ఏపీలో విధిస్తే తప్పేంటని కేఈ ప్రశ్నించారు. రాజకీయ కక్ష సాధింపు అస్త్రంగా మారిన సీబీఐకి అనుమతులు రద్దు చేయడం సరైన చర్యేనని అభిప్రాయపడ్డారు. దీనిపై బీజేపీ, వైసీపీలు రాద్ధాంతం చేయడం దారుణమని కేఈ కృష్ణమూర్తి విమర్శించారు.

### ప్రపంచమంతా అబ్బురపడేవిధంగా

# రాజధాని నిర్మాణం



**రాజధాని వార్తలు, అమరావతి :** రాజధాని ప్రాంతంలోని ఉద్దండరాయునిపాలెం నుంచి నిడమర్రు వరకు వెళ్లే ఎన్-9 రోడ్డుపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిశీలించారు. అక్కడ నుంచి బయలుదేరి రాయపూడిలో నిర్మిస్తున్న అల్‌ఇండియా సర్వీస్ అధికారుల భవన సముదాయాలను, అనంతరం నేలపాడులోని నిర్మిస్తున్న ప్రభుత్వ కాంప్లెక్స్ భవనాలను పరిశీలించారు. తదనంతరం నేలపాడులో నిర్మిస్తున్న ప్రభుత్వ సెక్రటేరియెట్ టవర్స్ నిర్మాణ ప్రాంతంలో రాత్రి ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ఐదు కోట్ల తెలుగు ప్రజలు గర్వపడే విధంగా అమరావతి రాజధానిని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్నామని తెలిపారు.

# చలికాలం "స్వైన్ ఫ్లూ"తో జాగ్రత్త



ఇది శీతాకాలంలో ప్రతి సంవత్సరం మనం ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్య. మన ప్రాంతాన్నే కాదు ప్రపంచం మొత్తాన్ని అల్లాడిస్తున్న తీవ్రమైన ఆరోగ్య సమస్య. స్వైన్ ఫ్లూ హెచ్1ఎన్1 అనే ఒక వైరస్ ద్వారా సంక్రమించే వ్యాధి. ఈ వ్యాధిని మొట్టమొదట 1976లో అమెరికాలోని పందుల ఫామ్‌లో గుర్తించారు. డబ్ల్యుహెచ్ఓ లెక్కల ప్రకారం నేటికీ 170 దేశాల్లో స్వైన్ ఫ్లూ స్వైరవిహారం చేస్తుంది. మన దేశంలో 2017లో 22,186 కేసులు నమోదైనాయి. అందులో 1094 మంది మరణించారు. ఆంధ్రప్రదేశ్‌లో 72 కేసులు నమోదయ్యాయి అందులో 9 మంది మరణించారు.

**లక్షణాలు**

జ్వరం, గొంతునొప్పి, దగ్గు, చలి, ఒళ్లునొప్పులు, ఆయాసం లాంటి లక్షణాలు కన్పిస్తాయి. కొన్ని సందర్భాల్లో విరేచనాలు కూడా కావచ్చు.

**ఎలా వ్యాప్తి చెందుతుంది?**

ఇది అంటువ్యాధి. వ్యాధి ఉన్న రోగి తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు విడుదలయ్యే గాలి తుంపరల ద్వారా సంక్రమిస్తుంది. కరచాలనంద్వారా, రోగి తాకిన వస్తువులను ఇతరులు తాకడం ద్వారా కూడా వస్తుంది.

**ఎవరిలో ఈ జబ్బు సమస్యాత్మకం?**

ఈ జబ్బు తీవ్రత అందరిలో ఒకేలా వుండదు. వ్యాధి నిరోధక శక్తి తక్కువగా వుండే ఎయిడ్స్ రోగులు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, చిన్న పిల్లలు, చక్కెర వ్యాధి గ్రస్థులలో ఈ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంటుంది.

**అరికట్టడం ఎలా?**

- పరిశుభ్రత చాలా ముఖ్యం.
- చేతులు ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
- బయట తిరిగేటప్పుడు మూతికి అడ్డంగా మాస్క్ కట్టుకోవాలి.
- మూతికి ఎన్95 మాస్కు వాడడం మంచిది.
- దగ్గు, జలుబు ఉన్న వారికి దూరంగా వుండాలి
- ఎవరినైనా కలిసినప్పుడు షేక్ హాండ్ బదులు నమస్కరించడం మంచిది.

**చికిత్స**

- టామీఫ్లూ పేరుతో మాత్రలు... క్వాడ్రా ఫ్లూ పేరుతో వ్యాక్సిన్ అందుబాటో వున్నాయి.

**మనమేం చేయాలి**

- వ్యాధి గురించిన ఆందోళన మాని వ్యాధి లక్షణాలు కనిపించగానే డాక్టర్‌ను సంప్రదించి చికిత్స పొందాలి.
- జనం ఎక్కువగా ఉండే జాతరలు, సినిమా హాళ్లు, సభలు, సమావేశాలు, పుష్కరాలకు హాజరుకావడం తగ్గించుకోవాలి.
- అనవసర ప్రయాణాలు తగ్గించుకోవడం మంచిది.

**ప్రభుత్వ బాధ్యత**

- వైద్య ఆరోగ్య శాఖ వ్యాధి పట్ల ప్రజలను అప్రమత్తం చెయ్యాలి.
- పత్రికలలో ప్రకటనలు, కరపత్రాలు, రేడియో, టీవీ లాంటి ప్రచార సాధనాల ద్వారా విస్తృత ప్రచారం చెయ్యాలి.
- ప్రమాదకరమైన స్వైన్ ఫ్లూని సరైన జాగ్రత్తలు పాటించి నియంత్రించవచ్చు.
- మంగళగిరి తెనాలి ఓవర్ బ్రిడ్జ్ మద్యం బాబులకు నిలయంగా మారింది రాత్రిపూట మద్యం తాగి బాటిల్స్ ఈ బ్రిడ్జిపై పడ వేస్తున్నారు. అయితే మద్యం తాగిన బాటిల్స్ కింద పోయే వాహనాల పైన కూడా వేస్తున్నారు. ఇంత జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదు.

# శరణార్థి నుంచి చట్టసభ వరకు

**జీవితం ఎల్లప్పుడూ ఒకే విధంగా ఉండదు. సముద్రానికి ఆటుపోట్లు లాగే జీవితాలకు ఎత్తుపల్లాలు ఉంటాయి. ఓపిక వహించి పరిస్థితులను అనుగుణంగా మార్చుకొని ముందుకెదగాలి. ప్రపంచ వ్యాప్తంగా ముస్లిం ఫోబియా వెంటాడుతుండగా, అమెరికన్ అధ్యక్షుడు ముస్లింలు-ఇతర దేశాల శరణార్థులపై ఉక్కుపాదం మోపుతూ అణచివేతకు గురిచేస్తున్న వేళ ఇద్దరు శరణార్థ మహిళలు కాంగ్రెస్(ఎగువ సభ)కు ఎన్నిక కావడం ప్రపంచపౌరులకు ఊరటనిచ్చింది.**





అమెరికా కాంగ్రెస్‌కు ఎన్నికైన మొట్టమొదటి ముస్లిం మహిళలు ఇల్హాన్ ఒమర్, రషీదా తలీబ్‌లు ఇద్దరూ డెమోక్రటిక్ పార్టీకి చెందిన వారు. ఎన్నికల్లో గెలిచిన అనంతరం ఇల్హాన్ ఒమర్ రషీదాకు ట్విటర్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. కొంత కాలంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శరణార్థుల విషయంలో అనుసరిస్తున్న విధానాలపై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో.. ఈ ఇద్దరు ముస్లిం మహిళలూ చట్టసభకు ఎన్నిక కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇది ట్రంప్ ముస్లిం వ్యతిరేక ప్రకటనలకు ప్రతిస్పందనని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇల్హాన్ 12 ఏళ్ల వయసులో శరణార్థిగా అమెరికాకు వచ్చారు.

ఆమె

"రాజకీయ కార్యకలాపాలంటే నాకు జయాపజయాలు కాదు. నేను మార్పును ఇష్టపడతానని ఇల్హాన్ అన్నారు. ఆమె విజయంతో ఆమె మద్దతుదారుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఇల్హాన్ ఒమర్ ఇప్పటికే మిన్నెసోటా హౌస్ ఆఫ్ రెప్రజెంటేటివ్స్‌కు ఎన్నికైన మొదటి మహిళగా రికార్డు సృష్టించారు. ఇల్హాన్ గత ఆగస్టులో డెమోక్రాట్ ప్రతినిధి కీల్ ఎలిసన్ స్థానంలో తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసుకున్నారు. అందరికీ వైద్యసదుపాయాలు, క్రిమినల్ జస్టిస్‌లో సంస్కరణలు, కనీస వేతనాల కోసం ఆమె పోరాడుతున్నారు. మధ్యంతర ఎన్నికల్లో ఆమె రిపబ్లికన్ అభ్యర్థి జెన్నిఫర్ జైలిన్‌స్కీపై విజయం సాధించారు.

42 ఏళ్ల రషీదా తలీబ్ కూడా ఇల్హాన్‌లాగే ఒక శరణార్థి. రషీదా తండ్రి పాలస్తీనా నుంచి అమెరికాకు వచ్చారు. డెమోక్రట్ అభ్యర్థి బ్రెండా జోన్స్‌ను ప్రైమరీ ఎన్నికలలో ఓడించినప్పుడు మధ్యంతర ఎన్నికలకు ఆమె అభ్యర్థిత్వం ఖరారైంది. 2008లో మిషిగాన్ లెజిస్లేచర్ ఎన్నికల్లో గెలిచి రషీదా చరిత్ర సృష్టించారు. మిషిగాన్ లెజిస్లేచర్‌కు ఎన్నికైన మొదటి ముస్లిం మహిళ ఆమే. కార్మికుల కనీసవేతనాన్ని వేయి రూపాయలు చేయాలన్నది ఆమె ప్రధాన డిమాండ్. సామాజిక భద్రత, అందరికీ వైద్య సదుపాయాల కోసం ఆమె పోరాడుతున్నారు. **అంతర్జాతీయంగా వేర్పాటువాదం, ప్రాంతీయ తత్వాలతో కొట్టుమిట్టాడుతున్న ప్రజలకు సుహృద్భావం, మానవత్వం కలిగిన ప్రపంచాన్ని వీరిద్దరూ పరిచయం చేస్తారని ఆశిద్దాం...**

## కాలమ్

### అందమైన మరణం

మరణాన్ని ఎప్పుడు చూడలేదు కానీ చాలా అందమైనది అయి ఉంటుంది. ఎందుకంటే దాన్ని ఒక్కసారి కలుసుకున్నవారంతా కూడా జీవించడమే మరచిపోతారు.
ప్రకృతి నియమాలు కూడా చాలా విచిత్రమైనవి ప్రాణమున్న మనిషి నీళ్లలో మునిగిపోతాడు.. చచ్చిన మనిషి నీళ్లలో తేలి చూపుతాడు
బ్రాండ్ల వెనుక పరిగెత్తే వాడికి తెలుసా? తాను చచ్చాక ఎక్క బోయే పాడెకు ఏ బ్రాండు ఉండదని.
అందమైన శరీరాన్ని చూసి మురిసి పోతాము కాని నువ్వైనా నేనైనా మిగిలేది బూడిద గానే.
ఒకరు ఏడ్చి మనసు తేలిక చేసుకుంటే ఒకరు నవ్వి బాధనుదాచుకుంటారు
మనుషుల మధ్య ఐకమత్యం చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది బ్రతికున్నవాడిని పడగొట్టలనుకుంటారు, చచ్చి న వాడిని భుజాల పైన మోస్తారు!
జీవితం లో ఏదీ ఎప్పుడో చెప్పలేము
ఏ మాట చివరిదో ఏ ఆట చివరిదో! అందుకే మిత్రులారా వీలైనంత గా పలకరిస్తూ ఉండండి. వీలైనాన్నిసార్లు కలుస్తూ ఉండండి.

# రాముడి విగ్రహమట..

### యూపీ సీఎం యోగి ప్రయత్నాలు



**లక్నో :** బీజేపీ ప్రభుత్వాలకు విగ్రహాల పిచ్చిపట్టుకుంది. ప్రధాని నరేంద్రమోడీ కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వృథా చేసి గుజరాత్‌లో 182 మీటర్ల ఎత్తైన సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే... దానికి ఏమాత్రం తీసుపోనంటూ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అయోధ్యలోని సరయు నది ఒడ్డున అతిపెద్ద రాముడి విగ్రహం ప్రతిష్టకు ప్రయత్నాలు చేస్తున్నారు. తమ పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి బీజేపీ ఇలాంటి పనులకు దిగుతోంది. సరయు నది ఒడ్డున 152 మీటర్ల ఎత్తైన రాముడి విగ్రహం ఏర్పాటుకు యోగి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. దీంతో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీజేపీ మరోసారి రామాలయం నినాదాన్ని అందుకున్నట్టు అయింది. అభివృద్ధే తమ నినాదమని నరేంద్రమోడీ, బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా గొంతు చించుకుంటుంటే ఇతర నాయకులు మాత్రం రామమందిరం నినాదాన్ని లేవనెత్తుతున్నారు. వీరికితోడు వీహెచ్‌పీ, ఆర్‌ఎస్‌ఎస్, బజరంగ్‌దళ్ వంటి మతోన్మాద సంస్థలు ఇదే అంశాన్ని నిత్యం జపిస్తున్నాయి. దేశంలో మోడీకి గల ప్రజాదరణ గణనీయంగా తగ్గడం, బీజేపీ ప్రభుత్వంపై ప్రజల్లో భ్రమలు తొలగడం, ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి రావడంతో కమలనాథులకు కూసాలు కదులుతున్నాయి. దిక్కుతో చని స్థితిలో బీజేపీ మళ్లీ మత రాజకీయాల వైపు దృష్ట సారించింది. అందులో భాగంగానే అయ్యోధ్యలోని సరయు నది ఒడ్డున అతిపెద్ద రాముని విగ్రహం ఏర్పాటు చేస్తామని, అందుకు కావాల్సిన ఏర్పాట్లు జరుగుతున్నాయని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రకటించారు. 151 మీటర్ల పొడవైన రాముడి విగ్రహాన్ని సరయు నది ఒడ్డున ప్రతిష్టించాలన్న ప్రతిపాదన వచ్చిందని అయోధ్య మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ రిషికేష్ ఉపాధ్యాయ చెప్పారు. భూ పరీక్ష అనంతరం విగ్రహాన్ని ఎక్కడ ప్రతిష్టించాలో స్థలాన్ని ఖరారు చేస్తామన్నారు.

### కళ్ళం ఇంజనీరింగ్ కళాశాలలో

## ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభం



**రాజధాని వార్తలు, గుంటూరు :** గుంటూరు నగరం చౌడవరంలో కళ్ళం హరనాధరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 6 రోజుల "డీప్ లెర్నింగ్" అంశంపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డా. ఎమ్. ఉమాశంకర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఎన్‌ఐటి, వరంగల్‌లో భాగమైన ఇ&ఐసిటి వారి సౌజన్యంతో కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో వారం రోజుల పాటు జరుగుతుందని తెలిపారు. కళాశాల చైర్మన్ కళ్ళం హరనాధరెడ్డి మాట్లాడుతూ ఇటువంటి ప్రోగ్రామ్స్ వల్ల ఉపాధ్యాయులు వారి జ్ఞానాన్ని మెరుగు పరచుకొని విద్యార్థులకు ఇంకా మెరుగైన బోధనను అందిస్తారని ఆకాంక్షించారు. నేటి ఆధునిక సాంకేతిక విద్యా విధానంలో విద్యార్థులతో పాటు అధ్యాపకులు కూడా సాంకేతిక అంశాలపై పట్టు సాధిస్తారన్నారు. ఈ వర్క్ షాపు వల్ల సులభంగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సాంకేతిక విద్యా బోధన అందిస్తారని తెలిపారు. ఈ ప్రారంభం సభలో ఎన్‌ఐటి, వరంగల్ ప్రొఫెసర్ సి. హెచ్. సుధాకర్ ప్రారంభోత్సవ ఉపన్యాసం చేస్తూ డీప్‌లెర్నింగ్ అంశం ప్రాముఖ్యత, ఉపయోగాలను తెలిపారు. ప్రతిష్టాత్మక ఎన్‌బిఎ అక్రిడిటేషన్ సాధించిన ఈ కళాశాల ప్రతి ఇంజనీరింగ్ విభాగంలో అధ్యాపకులకు వివిధ సాంకేతిక అంశాలపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తామని కళాశాల యాజమాన్యం తెలిపింది. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిప్ డా. బి. ఎస్. బి రెడ్డి గారు, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. కె. వి. సుబ్బా రెడ్డి ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు రాష్ట్రాల నుండి 55 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ట్యాక్సీవాలా ఓకే...



సినిమా

'నోటా'తో దెబ్బతిన్న విజయ్ దేవరకొండ నెలన్నర లోపే 'ట్యాక్సీవాలా'తో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. వేసవిలోనే రావాల్సిన ఈ చిత్రం అనివార్య కారణాలతో వాయిదా పడి శనివారం రిలీజైంది. కొత్త దర్శకుడు రాహుల్ సాంకృత్యన్ రూపొందించాడు.

శివ (విజయ్ దేవరకొండ) ఐదేళ్లలో అతి కష్టం మీద డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగం కోసమని హైదరాబాద్ వస్తాడు. రకరకాల ఉద్యోగాలు చేసి.. చివరికి వాటన్నిటికంటే మెరుగైందని భావించి క్యాబ్ డ్రైవర్ కావాలనుకుంటాడు. అతడి దగ్గరున్న తక్కువ డబ్బులకు పాతికేళ్ల కారు మాత్రమే వస్తుంది. దాన్నే బాగు చేయించుకుని క్యాబ్ సర్వీస్ మొదలుపెడతాడు శివ. అదొచ్చాక శివకు బాగా కలిసొస్తుంది. కానీ కొన్ని రోజుల తర్వాత ఆ కారులో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటాయి. అందులో దయ్యం ఉందని తెలుసుకుంటాడు విజయ్. ఇంతకీ ఆ దయ్యం కథేంటి.. దానికి కారుకు సంబంధమేంటి.. ఈ దయ్యం గొడవ నుంచి బయట పడటానికి శివ ఏం చేశాడు.. అన్నది మిగతా కథ.

హార్రర్ కామెడీ అంటేనే బెంబేలెత్తిపోయేలా చేశారు. ఇలాంటి తరుణంలో యువ దర్శకుడు రాహుల్ సంక ృత్యన్.. కొత్త రైటర్ సాయికుమార్ రెడ్డి 'ట్యాక్సీవాలా' సినిమా తీశాడు. సూపర్ నేచురల్ ఎలిమెంట్ ను కొంచెం సైంటిఫిక్ వేలో చెప్పే ప్రయత్నమూ చేయడం ద్వారా ప్రేక్షకులకు కొత్త అనుభూతి పంచే ప్రయత్నమూ చేశాడు. సిట్యువేషనల్ కామెడీతో మంచి వినోదమూ పంచాడు. మరీ ఊపేసే ఉత్కంఠ.. పేలిపోయే కామెడీ ఏమీ లేవు కానీ.. ఉన్నంతలో బాగానే ఎంగేజ్ చేస్తుంది 'ట్యాక్సీవాలా'.

ప్రేక్షకుడి అంచనాకు అందని ఒక కొత్త పాయింట్ ఇందులో డిస్కస్ చేశారు. 'అస్ట్రాల్ ప్రొజెక్షన్' అనే కాన్సెప్ట్ ప్రేక్షకులకు థ్రిల్లింగ్ గా అనిపిస్తుంది.

ఐతే నిజానికి 'ట్యాక్సీవాలా'కు అతి పెద్ద ఆకర్షణ మాత్రం ఇందులోని వినోదమే. ముఖ్యంగా ప్రథమార్ధంలో సిచువేషనల్ కామెడీ ప్రేక్షకుల్ని బాగా అలరిస్తుంది. భారీ సన్నివేశాలు.. సెటప్ ఏమీ లేకుండానే సింపుల్‌గా ప్రథమార్ధంలో వినోదం పండించాడు రాహుల్ సాంకృత్యన్. కానీ.. ద్వితీయార్ధంలో మిగతా భాగమంతా నెమ్మదిగా నడుస్తుంది. ప్రి క్లైమాక్స్.. క్లైమాక్స్ కూడా ఆశించిన స్థాయిలో లేవు. ఏదో మిస్సవుతున్న ఫీలింగ్ కలుగుతుంది. ఐతే ఓవరాల్ గా చూస్తే థియేటర్ల నుంచి బయటికి వచ్చేటపుడు 'ట్యాక్సీవాలా' కొన్ని మంచి అనుభూతుల్నయితే మిగులుస్తుంది. ఒకసారి రైడ్ చేయడానికి ఫన్.. థ్రిల్ కు ఇందులో ఢోకా లేదు. హీరోయిన్ ప్రియాంక జవాల్కర్ చూడ్డానికి క్యూట్‌గా ఉంది. నటన పరంగా ఆమె రుజువు చూసుకునేంత స్కోప్ ఈ క్యారెక్టర్ ఇవ్వలేదు. ద్వితీయార్ధంలో ఆమెకు అస్సలు అవకాశం లేకపోయింది. విలన్ పాత్రలో సిజ్జు ఓకే అనిపించాడు. రవి వర్మ.. యమున.. రవిప్రకాష్.. కళ్యాణి.. ఉత్తేజ్ చిన్న చిన్న పాత్రల్లోనే మెప్పించారు.

# జేఎన్‌టీయూ పరీక్షలు వాయిదా

**హైదరాబాద్:** హైదరాబాద్‌లో ఇంజనీరింగ్ విద్యార్థుల సేవలను ఎన్నికల కోసం వినియోగిస్తున్న నేపథ్యంలో జేఎన్‌టీయూ హెచ్ ఆధ్వర్యంలో జరగనున్న పరీక్షలను వాయిదా వేశారు. డిసెంబర్ 8న జరగాల్సిన రెగ్యులర్, సప్లిమెంటరీ బీటెక్, ఎంబీఏ పరీక్షలను 9న నిర్వహించనున్నట్లు సెంట్రల్ జోన్ కమిషనర్ ముషారఫ్ ఫారుఖీ తెలిపారు.

## మార్కెట్లోకి జావా రీ ఎంట్రీ రెండు మోడల్స్ విడుదల



**ముంబై :** జావా మోటార్సైకల్స్ సంస్థ దేశీయ మార్కెట్లోకి రెండు బైకులను విడుదల చేసి రాయల్ ఎన్‌ఫీల్డ్‌కు గట్టి పోటీ ఇస్తోంది. జావా 42 పెరాక్ అనే రెండు కొత్త బైకులను పరిచయం చేసింది. ఎంట్రీ లెవెల్ జావా 42 బైక్ ముంబై ఎక్స్ షోరూమ్ ప్రకారం రూ. 1.55 లక్షలు , జావా బైక్ రూ. 1.65 లక్షల ధరలను పొందింది. మార్కెట్టుకు ఎంట్రీ ఇచ్చిన జావా, జావా 42 రెండు బైకుల విన్యాసాలు అలరించాయి. ఈ బైకులలో అమర్చిన ఇంజిన్ హైలైట్ అని బైక్ ప్రేమికులు చెబుతున్నారు. జావా, జావా 42 బైకులు ఇంజన్ 393సిసి లిక్విడ్ కూల్డ్, సింగల్ సిలెండర్ ఇంజన్ సహాయంతో 27 బీహెచ్‌బీ, 28ఎన్‌ఎం టార్క్ ఉత్పాదించే సామర్థ్యం పొందింది. ఇంజన్‌ను 6 స్పీడ్ గేర్ రాడ్స్‌తో జత చేసింది. మరొక్క వైపు బాబర్ విన్యాసంలో ఉన్న పెరాక్ బైక్ 334సిసి ఇంజిన్ తో కనువిందుచేస్తోంది.


# రాజధాని క్లాసిఫైడ్స్

## నివాస ప్లాట్లు

**రాయపూడి**
రాజధాని ప్రాంతంలోని రాయపూడి గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

## ఇతరములు

ఓం్శ్రీ సాయిరాం రిజిస్ట్రేషన్ కన్సల్‌టెన్సీ & సర్వీసెస్ అన్ని రకముల దస్తావేజులు, అగ్రిమెంట్లు వ్రాయబడును. స్టాంపులు అమ్మ బడును. అన్ని రకముల మోటారు వాహనములకు ఇన్సూరెన్స్ కట్టించు కొనబడును.
**పాపన చక్రవర్తి డాక్యుమెంట్ రైటర్**
ఫోన్ 9502424704, 08645 244992
సబ్ - రిజిస్ట్రార్ ఆఫీస్ ఎదురు, తుళ్లూరు

**వెలగపూడి**
సాయి గణేష్ ట్రేడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

**మందడం**
ఎస్. ఆర్. కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

**వెంకటపాలెం**
సాయిలాస్య రియల్‌ఎస్టేట్ & ఫైనాన్స్ కన్సల్టెన్సీ, గాదె నాగేశ్వరరావు
ఫోన్ : 95151 53939

## షాప్స్

**తుళ్ళూరు**
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : 9848407935

తుళ్ళూరు
విజయలక్ష్మి జనరల్ స్టోర్స్
మీకు కావలసిన నాణ్యమైన నిత్యావసర వస్తువులు
ఫోన్ : 94414 11432

## హస్పటల్స్

**విజయవాడ**
ఆంధ్ర హస్పటల్,
డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

**విజయవాడ**
న్యూఫేస్ కీనిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

**విజయవాడ**
అష్రఫ్ మెటర్నిటీ & ఇ,ఎన్‌టి
డా॥ రెహమాన్
ఫోన్ : 0866-2475087

విశాఖపట్నం
చింతలూరు ఆయుర్వేద
డా॥ విశ్వనాథ్
ఫోన్ :90329 90138

## విద్యా సంస్థలు

**ఐనవోలు**
విఐటీ-ఏపీ యూనివర్శిసిటీ
ఫోన్ :0863 2370444

**నీరుకొండ**
ఎస్‌ఆర్‌ఎమ్ యూనివర్శిసిటీ
ఫోన్ :0863 2343000

## వాణిజ్య ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

**ఐనవోలు**
రాజధాని ప్రాంతంలోని ఐనవోలు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

**గమనిక :** క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

\- మేనేజర్

ప్రకటనలకు సంప్రదించండి 7680994755


# చేనేత కుటుంబాలకు చేయూత కోసం


- **19, 20 తేదీల్లో ధర్మవరంలో భిక్షాటన**
- **కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి**

**రాజధాని వార్తలు, అనంతపురం, ధర్మవరం :** భిక్షమెత్తయినా చేనేత కార్మికుల కుటుంబాల్ని ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ధర్మవరం నియోజకవర్గ సమన్వయకర్త కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయకపోవడంతోనే చేనేత రంగం సంక్షోభంలో కూరకుపోయిందన్నారు. నెలకో చేనేత కార్మికుడు బలవన్మరణం పొందుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన తన నివాసంలో పార్టీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు బీరే ఎర్రిస్వామి, పట్టణ అధ్యక్షుడు గద్దం కుళ్లాయప్పలతో కలసి విలేకరలతో మాట్లాడారు. చేనేత రంగాన్ని నమ్ముకుని ధర్మవరం పట్టణానికి ఇతర ప్రాంతాల నుంచి అనేక మంది పొట్టచేత బట్టుకుని వలస వచ్చారన్నారు. ప్రస్తుతం వారంతా ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత చేనేత కార్మికుల పరిస్థితి దుర్భరంగా తయారైందన్నారు. నెలకో చేనేత కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదన్నారు. చేనేత కార్మికులకు అమలవుతున్న అన్ని సంక్షేమ పథకాలనూ ఈ నాలుగున్నరేళ్లలో నిలిపివేసి చేనేత రంగాన్ని నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు.


తన హయాంలో ముడిసరుకుల ధరలు పెరిగినప్పుడు, ఇతర సంక్షోభం ఎదురైనప్పుడు తానే చొరవ తీసుకుని ఆ రంగంలోని ప్రముఖులందరితో చర్చించి ఇబ్బందులు లేకుండా చేశానన్నారు. ఇప్పుడు చేనేత రంగంపై ప్రభుత్వానికి శ్రద్ధ లేకపోగా స్థానిక నాయకులకూ ఏమాత్రం అవగాహన లేకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఈ నాలుగున్నరేళ్లలో 60 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. కానీ ప్రభుత్వం చేనేత కార్మికుల ఆత్మహత్యలపైనా రాజకీయం చేసి బుకాయించే ప్రయత్నం చేసిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో తమ నాయకుడు వైఎస్ జగన్‌మోహనరెడ్డి ధర్మవరం పట్టణంలో పర్యటించి, ఆత్మహత్యలకు పాల్పడ్డ 15 మంది చేనేత కార్మికుల కుటుంబాలకు భరోసా ఇచ్చి, ఆర్థిక సహకారం అందించామని గుర్తుచేశారు. ఆ తరువాత ప్రభుత్వం ఆత్మహత్యలకు పాల్పడ్డ కుటుంబాలకు రూ. 5లక్షలు ఆర్థిక సాయం అందిస్తామని ఏకంగా అసెంబ్లీలోనే ప్రకటించిందని కానీ.. ఆ ప్రకటన ఇప్పటి వరకు అమలుకు నోచుకోలేదన్నారు.

**సోమ, మంగళవారాల్లో భిక్షాటన**

చంద్రబాబు ప్రభుత్వం చేనేతలకు చేసిన మోసాన్ని వివరిస్తూ, ఆత్మహత్యలకు పాల్పడ్డ కుటుంబాలకు భరోసానిచ్చేందుకు ఈ నెల 19, 20వ తేదీల్లో ధర్మవరం పట్టణంలో భిక్షాటన చేయనున్నట్లు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. 2016 తరువాత 30 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు గుర్తించామన్నారు. ఇంకా ఎవరైనా ఉంటే డెత్ సర్టిఫికెట్, ఎఫ్‌ఐఆర్ కాపీ తీసుకుని తమ కార్యాలయానికి రావాలని కోరారు. ఆసరా కోల్పోయిన చేనేత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించేందుకు తాము భిక్షాటన నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇబ్బందులు పడుతున్న ఆ చేనేత కుటుంబాల్ని ఆదుకునేందుకు దాతలందరూ ముందుకు రావాలని ఆయన అభ్యర్థించారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ చందమూరి నారాయణరెడ్డి, నాయకులు కోటం ఆనంద్, గుర్రం రాజా, తొండమల రవి, చింతా యల్లయ్య, తేజ, శీలా రాయుడు, కాంతమ్మ, గంగాదేవి పాల్గొన్నారు.



గుంటూరు నందు ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చెందుతున్న సంస్థలలో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఒకటి. ఎంతో ఉన్నత విద్య అందించడమే కాకుండా సమాజానికి మేము సైతం అంటూ ముందడుగు వేస్తూ ఇటీవల మన గౌరవనీయులైన ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి అమరావతిలో కలిసి తిత్లీ తుఫాను బాధితుల కొరకు ఆరు లక్షల రూపాయలు అందచేశారు. వారి సహాయాన్ని చంద్రబాబు నాయుడు అభినందించారు.



నరసరావుపేట పార్లమెంటు నియోజకవర్గానికి రూ. 600 కోట్ల విలువైన మూడు వాటర్‌గ్రిడ్‌లను మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని అమరావతి సచివాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ రాయపాటి సాంబశివరావు.

\- కిరణ్ కుమార్, గుంటూరు

## బీజేపీ గారాల పట్టి

# వరుస స్కాంలు...



అధికారంలోకి వచ్చింది మొదలు కార్పొరేట్‌లకు అందునా రిలయన్స్‌కు లాభం చేకూర్చేందుకే కేంద్రంలోని మోడీ సర్కార్ ప్రాధాన్యం ఇస్తోంది. ఫ్రాన్స్ నుంచి రాఫెల్ యుద్ధ విమానాల ఒప్పందంలో భారత ప్రభుత్వ రంగ సంస్థ హిందుస్తాన్ ఏవియేషన్ కంపెనీని కాదని, ఏమాత్రం అనుభవంలేని అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ ఏవియేషన్ కంపెనీకి రాఫెల్ యుద్ధ విమానాల తయారీని అప్పగించడంతో ప్రతిపక్షాలు ఫైర్ అవుతుండగా, రైతుల కోసం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై)పథకం ద్వారా పైసా పెట్టుబడిలేకుండా వేలకోట్ల ఆదాయాన్ని పొందేందుకు అనిల్ అంబానీకి మోడీ రాచబాటపరిచారని, అది రాఫెల్ కంటే పెద్దకుంభకోణమని ప్రఖ్యాత జర్నలిస్టు. పిసాయినాథ్ వెల్లడించారు. ఈనెల 2న మహారాష్ట్రలో ఆడపులి అవని కాల్చివేతకు కారణం అనిల్ ఆ వన్యప్రాణిసంరక్షణా కేంద్రం వద్ద నిర్మిస్తున్న ప్రాజెక్టేనని రాజ్‌థాకరే చెబుతున్నారు.దీన్ని బట్టి బీజేపీకి అనిల్ గారాల పట్టీగా తెలుస్తోంది.



రైతుల పంటలను బీమా చేసే బాధ్యతను రిలయన్స్, ఎస్సార్ కంపెనీలకు కేంద్రం కట్టబెట్టింది. దీంతో ఒక్కో సీజన్‌లో కనీసం ఐదారు వేల నుంచి రూ.10 వేల కోట్ల వరకు కంపెనీలు లాభపడుతున్నాయి. గతేడాది ఖరీఫ్ సీజన్‌లోనే రిలయన్స్, ఎస్సార్ కంపెనీలకు రూ.4,100 కోట్ల లాభాన్ని గడించాయి.

దేశంలో 2016 ఖరీఫ్ సీజన్ నుంచి పీఎం ఫసల్ బీమా యోజన పథకం అమల్లోకి వచ్చింది. అన్ని రకాల పంటలకు ఈ పథకంలో బీమా చేసుకునే సౌకర్యం ఉంది. రైతులు చెల్లించే ప్రీమియంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరికొంత ప్రీమియాన్ని చెల్లిస్తాయి. ప్రకృతి విపత్తులు లేదా ఇతర కారణాల వల్ల రైతులు పంటను కోల్పోతే ఫసల్ బీమా కింద ప్రభుత్వం పరిహారాన్ని చెల్లిస్తుంది. **వాస్తవానికి పంటల బీమా పథకం కోసం టెండర్లు పిలిచి తక్కువ కోట్ చేసిన సంస్థకు బీమా బాధ్యతను అప్పగించాల్సి ఉండగా, అందుకు భిన్నంగా మోడీ సర్కార్ ఏకపక్ష నిర్ణయం తీసుకోవటాన్ని వ్యవసాయ శాస్త్రవేత్తలు తప్పుపడుతున్నారు.** గతేడాది ఖరీఫ్ సీజన్‌లో రూ.1.32 లక్షల కోట్లకు ఫసల్ బీమా, వాతావరణ ఆధారిత బీమా పథకం (డబ్ల్యుబీసీఐఎస్) కింద పలు పంటలను రైతులు బీమా చేయించుకున్నారు. 2017 ఖరీఫ్, 2017-18 రబీ సీజన్‌లో రైతులు పంటలకు రూ.3,054.75 కోట్లను ప్రీమియంగా చెల్లించగా, కేంద్రం రూ.8,076.18 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.8,127.98 కోట్లను తమ వాటాగా చెల్లించాయి. రెండు సీజన్లకుగానూ మొత్తం 19,259 కోట్లను రిలయన్స్, ఎస్సార్ కంపెనీలు ప్రీమియంగా వసూలు చేశాయి. ఈ ఏడాది సెప్టెంబరునాటికి పంటలను నష్టపోయిన రైతులకు కేంద్రం రూ.15,181 కోట్లను బీమాగా చెల్లించింది. ఈ సీజన్‌లోనే బీమా కంపెనీలకు ఏకంగా రూ.4,100 కోట్ల లాభాన్ని ఆర్జించాయి. వాస్తవానికి ఇక్కడ ఆయా కంపెనీలు ఒక్క పైసా కూడా పెట్టుబడి పెట్టలేదు. రిలయన్స్ బీమా కంపెనీ అనిల్ ధీరూభాయి అంబానీ గ్రూపునకు చెందినదే. ఫసల్ బీమా పథకంలో మూడొంతులు ఈ సంస్థకే మోడీ సర్కార్ కట్టబెట్టింది. ఒక్కో జిల్లాలో పంటల బీమా పథకంపై ఆ సంస్థ సగటున రూ.100 కోట్లపైనే లాభాన్ని ఆర్జిస్తోంది. 2016 ఖరీఫ్‌లో రూ.16,275.90 కోట్ల ప్రీమియం వసూలవ్వగా, పంట నష్టం పరిహారంగా బీమా కంపెనీలు రూ.10,424 కోట్లనే చెల్లించాయి. మొదటి ఏడాదిలోనే రిలయన్స్, ఎస్సార్ కంపెనీలకు సుమారు ఆరు వేల కోట్ల లాభం వచ్చింది. 2016-17 రబీలోనూ రూ.500 కోట్ల లాభాన్ని ఆర్జించాయి.

### జిల్లాకు రూ.143 కోట్ల లాభం

బీజేపీ అధికారంలో ఉన్న మహారాష్ట్రలోని ఒక జిల్లాలో 2.80 లక్షల ఎకరాల్లో రైతులు సోయా పంటను సాగు చేశారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవటంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. సోయా రైతులు పంటల బీమా కింద రూ.19.20 కోట్ల ప్రీమియం చెల్లించగా, మహారాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం రూ.154 కోట్లను ప్రీమియంగా చెల్లించాయి. పంట నష్టం కింద రిలయన్స్ బీమా కంపెనీ రూ.30 కోట్ల పరిహారాన్ని అంజేసింది. ఒక్క జిల్లాలో ఒక్క పంటకే రిలయన్స్‌కు రూ.143 కోట్ల

**మోడీ పారిశ్రామికవేత్తలకే భారీ ప్రయోజనాలను అందిస్తారని ప్రతిపక్షాలు గొంతుచించుకుంటున్నాయి. అందుకు ఉదాహరణ : 2017-18లో గ్రామీణ ఉపాధిపథకానికి రూ. 48,000 కేటాయించి, అంతకు 10 రెట్ల మొత్తం రూ.1.18 లక్షలకోట్ల పారిశ్రామిక వేత్తల మొండిబకాయిలను రద్దుచేశారు.**

లాభం వచ్చింది. దేశంలోని అన్ని జిల్లాల్లో ఇదే రీతిలో రిలయన్స్, ఎస్సార్ కంపెనీలు లాభాలను గడిస్తున్నాయి.

### ఎన్నికల రాష్ట్రాలకే అధిక ప్రాధాన్యం

ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనలో బీజేపీ పాలిత రాష్ట్రాలకు కేంద్ర మేలు చేకూర్చినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలతో పోల్చితే, పంటల బీమా పథకం వల్ల కాషాయ పాలకులున్న రాష్ట్రాలకే అత్యధిక పరిహారం అందింది. **ప్రస్తుతం ఎన్నికలు జరగనున్న మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాలలో పంటల బీమా పథకం కింద రైతులకు వేల కోట్ల రూపాయల పరిహారాన్ని బీమా సంస్థలు చెల్లించాయి. ఆయా రాష్ట్రాల్లోనూ రిలయన్స్ సంస్థ మూడొంతుల బీమా చేయటం గమనార్హం.** చత్తీస్‌గఢ్‌లో 13.04 లక్షల మంది రైతులు 19.87 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలోని పంటను రూ.6,547 కోట్లకు బీమా చేయించారు. ఇందులో రైతులు తమ వాటాగా రూ.128.17 కోట్లను, రాష్ట్ర ప్రభుత్వం రూ.89.30 కోట్లను, కేంద్రం రూ.89.30 కోట్లను ప్రీమియంగా కంపెనీలకు చెల్లించాయి. చత్తీస్‌గఢ్ నుంచి పంటల బీమా పథకం కింద గతేడాది ఖరీఫ్‌లో రూ.306.78 కోట్ల ప్రీమియం వసూలు చేయగా, పంట నష్టం కింద రైతులకు బీమా సంస్థలు రూ.1,303 కోట్ల పరిహారం చెల్లించటం గమనార్హం. అలాగే మధ్యప్రదేశ్ రైతులు బీమీ పథకం కింద రూ.3,498 కోట్ల ప్రీమియం చెల్లించగా, కంపెనీలు రూ.5,082 కోట్ల పరిహారాన్ని చెల్లించాయి. రాజస్థాన్‌లో రూ.1,736 కోట్ల ప్రీమియానికి రూ.1,387 కోట్ల పరిహారాన్ని, మహారాష్ట్రలో రూ.3,796 కోట్ల ప్రీమియానికి బీమా సంస్థలు రూ.2,744 కోట్ల పరిహారాన్ని రైతులకు చెల్లించాయి.

మోడీ అతి సాధారణ కుటుంబం నుంచి వచ్చారని, కుటుంబ సభ్యులకు ఎవరికీ ఆయన ఎటువంటి సహాయసహకారాలు అందించడం లేదని, ఆయన అవినీతి అక్రమాల మచ్చలేని వ్యక్తని బీజేపీ తరచూ చెబుతుంది. అయితే ఆయన పారిశ్రామికవేత్తలకే భారీ ప్రయోజనాలను అందిస్తారని ప్రతిపక్షాలు గొంతుచించుకుంటున్నాయి. అందుకు ఉదాహరణ : 2017-18లో గ్రామీణ ఉపాధిపథకానికి రూ. 48,000 కేటాయించి, అంతకు 10 రెట్ల మొత్తం రూ.1.18 లక్షలకోట్ల పారిశ్రామిక వేత్తల మొండిబకాయిలను రద్దుచేశారు. ఎన్నికలు జరగనున్న మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్‌లో ప్రీమియం కంటే పరిహారం ఎక్కువగా ఉండగా, ప్రతిపక్ష పార్టీలున్న ప్రాంతాల్లో ప్రీమియం ఎక్కువ, పరిహారం తక్కువగా ఉంది. టీడీపీ అధికారంలోని ఆంధ్రప్రదేశ్‌లో గతేడాది ఖరీఫ్‌లో రైతులు పంటల బీమా పథకం కింద రూ.1,164 కోట్ల ప్రీమియం చెల్లించగా, బీమా కంపెనీలు రైతులకు రూ.468 కోట్ల పరిహారాన్నే చెల్లించాయి. టీఆర్ఎస్ అధికారంలో ఉన్న తెలంగాణలో పంటల బీమా కింద రూ.612 కోట్ల ప్రీమియం చెల్లించగా, పంట నష్టం కింద బీమా కంపెనీలు కేవలం రూ.50 కోట్ల పరిహారాన్నే చెల్లించాయి. కరవు మండలాల రైతులకు బీమా రూపంలో ఎలాంటి పరిహారం అందకపోవటం గమనార్హం. రిలయన్స్ కంపెనీకి పరోక్షంగా మోడీ సర్కార్ మూడేళ్లగానే కోట్ల లాభాన్ని ఆర్జించిపెడుతుండగా, రాఫెల్‌లోనూ వేల కోట్ల కుంభకోణానికి పాల్పడింది. ఇది ముమ్మాటికీ రాఫెల్ కంటే పెద్ద కుంభకోణమని ప్రముఖ జర్నలిస్టు ,రామన్ మెగసెస్సే అవార్డు గ్రహీత పీ సాయినాథ్ వెల్లడించారు.

### రహస్యంగా రైతు ఆత్మహత్యల డేటా

దేశంలో అప్పుల బాధ తాళలేక వేలాది మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. కానీ, ఈ సంఖ్యను కేంద్ర ప్రభుత్వం తొక్కిపెట్టటం గమనార్హం. వాస్తవానికి పంటల బీమా పథకం కింద ఆత్మహత్యకు పాల్పాడిన రైతు కుటుంబానికి కూడా బీమా పరిహారం చెల్లించాల్సి ఉందని నిపుణులు చెబుతున్నారు. 1995 నుంచి 2015 మధ్య దేశంలో 3.10 లక్షల మంది రైతులు ఆత్మహత్యకు పాల్పడగా, ఆ తర్వాత నుంచి ఎంత మంది ఆత్మహత్య చేసుకున్నారో కేంద్ర ప్రభుత్వం వెల్లడించలేదు. ఈ నేపథ్యంలో ఇప్పటికే రైతు సంఘాలు పార్లమెంట్ ముట్టడికి సన్నద్ధమవుతున్నాయి. రైతుల రుణాలను మాఫీ చేయాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలంటూ ఈ నెల 29, 30 తేదీలలో రైతు సంఘాల ఆధ్వర్యంలో మరోసారి పార్లమెంట్ ముట్టడి చేపట్టనున్నట్లు సాయినాథ్ తెలిపారు.

### రిలయన్స్‌ను తిప్పికొట్టిన కాశ్మీర్ ఉద్యోగులు

జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు విధిగా రిలయన్స్ బీమా కంపెనీ పాలసీలనే కొనుగోలు చేయించేందుకు మోడీ సర్కార్ విఫలయత్నం చేసింది. జమ్మూ కాశ్మీర్ ఉద్యోగుల బీమా పథకాన్ని రిలయన్స్‌కు మోడీ గుత్తగా అప్పగించి, ప్రతి ఉద్యోగి విధిగా రిలయన్స్ బీమా చేయించుకోవాలని షరతు విధించారు. అయితే ఉద్యోగుల నుంచి వ్యతిరేకత వచ్చిన నేపథ్యంలో బీమా పథకం తప్పుల తడకగా ఉందంటూ ఆ రాష్ట్ర గవర్నర్ ఆ పథకాన్ని రద్దు చేయటంతో మోడీ వెనక్కు తగ్గారు.

– బోస్

**2017 ఖరీఫ్ పంటల బీమా పథకం ప్రీమియం, పరిహారం చెల్లింపు వివరాలు**

| రాష్ట్రం పేరు | మొత్తం ప్రీమియం (రూ.కోట్లలో) | నష్ట పరిహారం (రూ.కోట్లలో) |
|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ | 1,163.86 | 467.90 |
| అసోం | 10.84 | 0.54 |
| బీహార్ | 670.74 | 200.76 |
| చత్తీస్‌గఢ్ | 306.78 | 1,303.31 |
| గుజరాత్ | 3,152.98 | 1,037.68 |
| హర్యానా | 298.71 | 357.57 |
| కర్ణాటక | 1,878.08 | 471.74 |
| కేరళ | 12.52 | 7.97 |
| మధ్యప్రదేశ్ | 3,497.94 | 5,081.85 |
| మహారాష్ట్ర | 3,795.59 | 2,743.48 |
| ఒడిశా | 835.46 | 1,618.29 |
| రాజస్థాన్ | 1,735.68 | 1,378.44 |
| తమిళనాడు | 64.36 | 12.14 |
| తెలంగాణ | 611.72 | 49.78 |
| ఉత్తరప్రదేశ్ | 699.77 | 240.86 |

### అంబానీకోసమే అవని కాల్చివేత : రాజ్‌థాకరే



పారిశ్రామిక వేత్త అనిల్ అంబానీ ప్రతిపాదిత ప్రాజెక్టు కోసమే బీజేపీ ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం ఆడపులి అవనిని నవంబరు 2న కాల్చిచంపినట్లు తెలిసిందని మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) అధినేత రాజ్‌థాకరే వెల్లడించారు. యావత్‌మల్ జిల్లాలో పరిశ్రమను స్థాపించనున్నారని, అందుకోసమే ఆ పులిని చంపించారన్నారు.దీనిపై స్పందించిన రిలయన్స్ కార్పొరేషన్ యావత్‌మల్‌లో పరిశ్రమలు స్థాపించే ప్రతిపాదనలు ఏవీ లేవని చెప్పగా, జిల్లా అధికార యంత్రాంగం మాత్రం పరిశ్రమ నిర్మాణానికి అడవికి చాలా దూరం ఉందన్నారు.

### పాలగుమ్మి సాయినాథ్



పాలగుమ్మి సాయినాథ్ భారతదేశంలో పేరు గాంచిన జర్నలిస్టు లలో ఒకరు, జర్నలిజం విభాగంలో 2007వ సంవత్సరపు రామన్ మెగసెసె అవార్డు గ్రహీత. జర్నలిస్టు అని పిలిపించుకునే కన్నా, 'పల్లె రిపోర్టరు' లేదా 'రిపోర్టరు' అని పిలువబడటాన్ని ఆయన ఇష్టపడతారు. పేరొందిన పుస్తకం ఎవ్రీబడీ లవ్స్ ఎ గుడ్ డ్రాట్ (Everybody Loves a Good Drought)


### అవనికి శివసేన సంతాపం

మనిషి అత్యాశకు ఆడపులి అవని బలి అయ్యిందని శివసేన పార్టీ పత్రిక సామ్నా తన సంపాదకీయంలో పేర్కొంది. పాము పుట్టలో చేయిపెడితే పాము కరవడం సహజమని అలాగే కొండలు, గుట్టలు, అడవిని నాశనంచేసుకుంటూ పోతుంటే వన్యమృగాలు ఆవాసం కరువై మనిషి నివాసాల్లోకి వస్తున్నాయని, వాస్తవానికి అవని చంపింది ఒక్కర్నేకాగ, 13 మందిని చంపిందని ప్రచారం చేశారని సామ్నా మండిపడింది. పరిశ్రమల పేరుతో పర్యావరణాన్ని దెబ్బతీస్తున్నారని, వచ్చే పార్లమెంటు సమావేశాల్లో తమ ఎంపీలు ఈ విషయంపై ప్రశ్నలు సంధిస్తారని సామ్నా వెల్లడించింది.

**అవనికి 10 నెలల వయస్సుగల రెండు పులి పిల్లలు ఉన్నాయి.రెండేళ్లవరకు పులిపిల్లలకు వేటాడంరాదు.అవి కేవలం తల్లిపాలమీదే ఆధారపడి బ్రతుకుతాయి. దీంతో ఇవి బ్రతుకుతాయన్న భరోసా లేదు. ఈ రెండింటికోసం అటవీ అధికారులు గాలిస్తున్నారు.**




# పేర్ల మార్పులోనే.. ప్రగతి









ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రగతిపై పెట్టాల్సిన దృష్టి నగరాలు, పట్టణాల పేర్ల మార్పుపై పెట్టారు.ముస్లింపేర్లు ఉన్న ప్రదేశాలన్నింటికీ సీఎం యోగి ఆదిత్యనాథ్ పేర్లు మార్చుకుంటూ ఖజానాను ఖాళీ చేస్తున్నారు. ఆయన గోరఖ్‌పూర్ ఎంపీగా ఉన్న కాలంలో అక్కడ మియా బజార్‌ను మాయా బజార్‌గా, హుమయూన్‌పూర్‌ను హనుమాన్‌పూర్‌గా మార్చారు.

**కొంతమంది మధ్యయుగపు పాలకులు మతపరమైన అసహనం చూపారన్న ఆరోపణలు ఉన్నా, ప్రస్తుత పాలకులతో పోలిస్తే వాళ్లు చాలా సహనవంతులని మనకు చరిత్ర చెబుతోంది.ప్రయాగ్, అయోధ్య పేర్లు ఎంతో పురాతన కాలం నుంచి ఉన్నాయని, అయితే గతంలో ఏ పాలకుడూ ఆ పేర్లను మార్చడానికి ప్రయత్నించలేదని పరిశోధకులు స్పష్టం చేస్తున్నారు.**

పదహారవ శతాబ్దపు మొఘల్ చక్రవర్తి అక్బర్ 'ఇలాహాబాస్' నగరాన్ని నిర్మించారు.అది బ్రిటిష్ పాలకుల సమయంలో 'అలహాబాద్'గా మారింది. 1730లో ఘాగ్రా నది ఒడ్డున ఫైజాబాద్‌ను నిర్మించింది మొదటి నవాబు సాదత్ అలీ ఖాన్, ఆయన రాముని జన్మభూమిగా భావించే అయోధ్యకు ఎలాంటి కొత్త పేరూ పెట్టడానికి ప్రయత్నించలేదు. ఆలయం ఉన్న ఆ పురాతన నగరం చివరికి బ్రిటిష్ వారు ఏర్పాటు చేసిన ఫైజాబాద్ జిల్లాలో భాగంగా మారింది. అయోధ్యలోని ఆ పురాతన ఆలయం – హనుమాన్ గర్హి నిర్వహణకు అవసరమైన నిధులు నవాబ్ ఖజానా నుంచే అందేవని రికార్డులు చెబుతున్నాయి. సాదత్ అలీ ఖాన్ మనవడు అలఫ్ ఉద్దౌలా అవధ్ రాజధానిని ఫైజాబాద్ నుంచి లక్నోకు మార్చినా ఆ సంప్రదాయం కొనసాగింది.

| | |
|---|---|
| ఉర్దూ బజార్ | హిందీ బజార్ |
| ఆలీ నగర్ | ఆర్య నగర్ |
| మియా నగర్ | మాయా నగర్ |
| ఇస్లాంపూర్ | ఈశ్వర్‌పూర్ |
| లహలాద్‌పూర్ | అలహలాద్‌పూర్ |
| హుమాయున్ నగర్ | హనుమాన్ నగర్ |

**'ఇలాహాబాస్' అంటే దేవుని నివాసం అని, 'ఫైజాబాద్' అంటే అందరి మంచి కొరకు ఏర్పాటు చేసిన ప్రదేశము.ఈ రెండూ ఆనాటి పాలకుల మతసహనాన్ని వెల్లడిస్తున్నాయి.**

రాజకీయనాయకులు కావాలంటే సరిహద్దుల్లో ఉన్న కొన్ని ప్రాంతాలను కలిపి ప్రయాగ్, అయోధ్యలను రెండు స్వతంత్ర జిల్లాలుగా చేసేవారు. దీంతో అలహాబాద్, ఫైజాబాద్ అన్న పేర్లను తొలగించకుండానే అయోధ్య, ప్రయాగ్ అన్న పురాతన చరిత్ర ప్రాధాన్యతను కాపాడేవారు. అయితే **బీజేపీ ప్రభుత్వానికి కావాల్సింది ప్రజల మధ్య విభజన.** చరిత్రాత్మక బ్రిటిష్ కాలం నాటి రైల్వే స్టేషన్ మొఘల్ సరాయ్‌కు బీజేపీ సైద్ధాంతిక మార్గదర్శకుడు దీనదయాళ్ ఉపాధ్యాయ అని పేరు పెట్టింది.దీపావళి సందర్భంగా ఫైజాబాద్ పేరును శ్రీ అయోధ్యగా,అదేరోజు లక్నోలోని ఏక్‌నా స్టేడియం పేరును అటల్ బీహారీ వాజ్‌పేయి స్టేడియంగా మార్చారు. స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన అలహాబాద్‌ను అంతకు ముందే ప్రయాగరాజ్‌గా మార్చారు. బీజేపీ నేత సంగీత్‌సోమ్ ముజఫర్ నగర్ పేరును లక్ష్మీనగర్‌గా మార్చాలని డిమాండు చేస్తున్నారు. అక్కడ జరిగిన అల్లర్ల కేసులో ఆయన నిందితుడిగా ఉన్నారు. యోగీ బాటలోనే మహారాష్ట్రలో కూడా పేర్లు మార్చాలని శివసేన డిమాండు చేస్తోంది. ఔరంగాబాద్ పేరును సంభాజీనగర్‌గా, ఉస్మానాబాద్‌ను ధారాశివనగర్‌గా మార్చాలని సీఎం దేవేంద్ర ఫడ్నావిస్‌పై ఒత్తిడి తెస్తోంది. గుజరాత్,మధ్యప్రదేశ్‌ల్లో కూడా ఇదే తరహా డిమాండ్లు వచ్చాయి. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌ను కర్ణావతిగా, మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌ను భోజ్‌పాల్‌గా మార్చాలన్న డిమాండ్లు వస్తున్నాయి. తెలంగాణ బీజేపీ శాసనసభ్యుడు రాజాసింగ్ హైదరాబాద్‌ను భాగ్యనగరంగా మార్చాలని డిమాండు చేస్తున్నారు.

– ఖాన్

### ఇర్ఫాన్ హబీబ్

బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ఇంటిపేరును మార్చాలని కూడా చరిత్రకారుడు ఇర్ఫాన్ హబీబ్ సూచించారు. అమిత్ షా అనేది ఒక పర్షియన్ పదమని, అది సంస్కృతం కాదని ఆయన స్పష్టం చేశారు. మొదట వారి పేర్లు మార్చుకొని ఆపై పట్టణాలు, నగరాల పేర్లు మార్చాలని అలీఘర్ ముస్లిం యూనివర్సిటీ చరిత్ర ఆచార్యుడైన ఇరాన్ హబీబ్ కోరుతున్నారు. 2019 లోక్సభ ఎన్నికలకు ముందు, రాఫెల్ ఒప్పంద వివాదం, నిరుద్యోగం, రైతుల ఆత్మహత్యలు, పెద్దనోట్ల రద్దుతో కోలుకోని చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, నుంచి దృష్టిని మళ్ళించటానికి ఈ పేర్ల మార్పును చేపట్టారని ప్రతిపక్ష పార్టీలు బీజేపీని విమర్శిస్తున్నాయి.



## పవిత్ర ప్రార్థనాలయానికి అపవిత్ర స్థలం కేటాయిస్తారా

**అబూబకర్ మస్జిద్ వెల్ఫేర్ సొసైటీ**



**రాజధాని వార్తలు, విజయవాడ** : రామవరప్పాడులో దశాబ్దాల చరిత్ర కల్గిన అబూబకర్ మసిదును అధికారపక్షానికి చెందిన ఓ నేత హోటల్‌ను కాపాడేందుకై రోడ్డు విస్తరణ పేరిట ఎలైన్‌మెంట్ మార్చి 2016, మే 16వ తేదీ రాత్రి బుల్‌జోజర్‌లతో ధ్వంసం చేసిన అధికారులు నాడు ఇచ్చిన హామీని విస్మరించి అపవిత్ర స్థలాన్ని కేటాయించారంటూ మసీదు కార్యదర్శి ముస్లిం రైట్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సయ్యద్ నూరుద్దీన్ నాడిక్కడ మీడియా ఎదుట ఆగ్రహం వ్యక్తం చేశారు. గత జూన్ 16వ తేదీ రంజాన్ పర్వదినాన తామంతా సీఎం చంద్రబాబును కలిసి స్థలం కేటాయింపు సమస్య వివరించగా తక్షణం ప్రత్యాహ్నాయ స్థలం కేటాయిస్తామని బహిరంగంగా ప్రకటించగా కలెక్టర్ బీ లక్ష్మి కాంతం స్పందించి తాజాగా రామవరప్పాడు ఫైఓవర్ పక్కగా నున్న నిరుపయోగామైన అపవిత్ర స్థలం కేటాయించి చేతులు దులుపుతున్నారని అన్నారు. అసలు సీఎం చంద్రబాబు పవిత్ర రంజాన్ రోజున తగిన స్థలం కేటాయించడమేకాదు మసీదు నిర్మించి బాధ్యత తీసుకుంటానని చెప్పారన్నారు. అయితే తమకు కేటాయించిన స్థలం స్థానంలో మరో పవిత్ర స్థలం కేటాయించాలని కోరేందుకై తాము ఎన్నిసార్లు కలెక్టర్‌ను కలిసేందుకు వెళ్లినా అనుమతివ్వలేదన్నారు. కేటాయించిన స్థలం ఓ వైపు బహిర్భూమి, మరో వైపు రాత్రి వేళల్లో అసాంఘీక కార్యకలాపాలు కొనసాగుతున్నాయని, తమ మసీదును ఎక్కడైతే తొలగించారో పక్కన ఖాళీగా ఉన్న స్థలాన్ని కేటాయించే వరకు తమ పోరాటం సాగుతుందని నూరుద్దీన్ అన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 7680994755, Email : rajadhanivartalu1@gmail.com